01ATP06_01ATP06.qxd 06-07-2024 PM 10:29 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 07 జూలై 2024 పేజీలు : 04

పట్టణ అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేద్దాం

- కౌన్సిలర్లకు ఎమ్మెల్యే కాలవ పిలుపు.... ప్రభుత్వ ఆదేశాలను గౌరవించినంత కాలం వారికి గౌవరవం ఉంటుందున్న కాలవ

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలవ...

రాయదుర్గం, జూలై 06 ప్రభాతవార్త:

తిరుగులేని మెజార్టీ ఇచ్చిన పట్టణ ప్రజల రుణం తీర్చుకోలేనిదని పట్టణాభివృద్ధి బాగుచేసే బాధ్యతను నా భుజస్కందాలపై పెట్టారని వారి బుణం తీర్చుకోలేనిదని స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం ఆయన మున్సిపాలిటీలో చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప అద్యక్షతన జరిగిన సాధారణ సమావేశంలో ఎక్స్ అఫిషియో సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజల బుణం తీర్చుకోలేనిదన్నారు. నా శాయశక్తుల పట్టణాభివృద్ధికి పాటుపడుతూ అభివృద్ధి చేస్తానన్నారు. మెజార్టీ సభ్యులు వేరే పార్టీవారు ఉన్నా వారి గౌరవ మర్యాదలు ఏమాత్రం తగ్గకుండా చూస్తానన్నారు. ప్రభుత్వ ఆదేశాలను, జిఓలను సహకరించినంత కాలం వారికి గౌరవం మర్యాదలు ఉంటాయని పేర్కొన్నారు. ముఖ్యంగా పట్టణంలో మూడు ప్రధాన సమస్యలు యుద్ధప్రాతిపధికన పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా తాగునీరు, వీధి దీపాలు, మురుగు నీరు తరలింపు వంటి సమస్యలను ఆయాశాఖల అధికారులతో చర్చించి పరిష్కరిస్తామన్నారు. ప్రభుత్వం నుండి తొందరగా ప్రత్యేక నిధులు తీసుకువస్తే గానీ మున్సిపాలిటి బతికి బట్టకట్టే పరిస్థితి లేదన్నారు. కావున తొందర్లోనే ఈ సమస్యలన్ని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అంతకు ముందు ప్రశ్నోస్థరాల సమయంలో కౌన్సిలర్లు తమ సమస్యలను ఎమ్మెల్యే ముందు ఏకరువు పెట్టారు. ముఖ్యంగా తాగునీరు, వీధి దీపాలు, మురుగునీరు, పశువుల తరలింపు, సిబ్బంది ఏర్పాటు తదితర అంశాలపై ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. వాటన్నింటికి త్వరలోనే సమస్య పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. మున్సిపాలిటిలో పర్మినెంట్ ఉద్యోగులు లేరని, టెపర్వరీ ఉద్యోగులకు ఏమాత్రం అవగాహన లేకపోవడంతో ఎక్కడ సమస్యలు అక్కడే తిష్టవేశాయని కౌన్సిలర్ బండి అజయ్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. తాగునీరు పై టిపిడ్యాం హెచ్చెల్సీ ద్వారా నీరు వదిలేంతవరకు ఉన్ననీటినే సక్రమంగా వినియోగించుకోవాలని, వీరాపురం నుండి రాయదుర్గం వరకు ప్రత్యేక పైప్‌లైన్, విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఎక్కడ ఖాళీ స్థలాలు కనబడితే వాటన్నింటిని ఖబ్జా చేస్తున్నారని కౌన్సిలర్ పద్మజ ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. మున్సిపల్ గదులకు కొత్తగా వేలంపాట వేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం అజెండాలోని 16అంశాల్లో 2,3,5ను ఆమోదించి మిగిలిన వాటిని వాయిదా వేస్తున్నట్లు ఛైర్మెన్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

అతను రాసిందే రాత..గీసిందే గీత..!

- వేములపాడు సొసైటీని వదలని అవినీతి మరక - రైతు సేవలపై సంఘం సభ్యుల అసంతృప్తి

వేములపాడు సొసైటీ

తాడిపత్రి, జులై 6, ప్రభాతవార్త

రైతులను సంఘటిత పరచి మెరుగైన వ్యవ'సాయం' అందుబాటులోకి తెచ్చేందుకు ఉద్దేశించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు అవినీతి నిలయాలుగా మారాయి. రైతులు సంఘటితమైతే అనేక లాభాలు పొందవచ్చని సహకార సంఘాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంఘాల్లోని రైతులు విత్తనాల కొనుగోలు నుంచి యంత్రాలు, అధునాతన పద్ధతుల వినియోగం, పంట ఉత్పత్తుల విక్రయం వరకు అన్ని దశల్లోనూ లబ్ధిపొందవచ్చనే సత్సంకల్పం క్షేత్రస్థాయిలో నీరు గారిపోతోంది. రైతులకు రుణాలిచ్చి ఆర్థిక తోడ్పాటునందించే సందర్భంలో కొందరు సొసైటీల అధికారులు రైతులను నిండా ముంచుతున్నారు. రుణాల వసూలు పేరుతో ఎంతంటే అంత ముక్కుపిండి వసూలు చేస్తూ రైతులను మోసగించడంలో పోటీ పడుతున్నారు.

వేములపాడు సొసైటీని వదలని అవినీతి మరక

యాడికి మండలం వేములపాడు సొసైటీ గత కొంతకాలంగా విమర్శకుల నోళ్లలో నానుతోంది. ఇక్కడి సీఈఓ గంగశేఖర్ సహకారం సంఘం విధుల పట్ల, సంఘంలో సభ్యులైన రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైతుల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తడంతో సొసైటీ ఛైర్మన్ వెంకటరెడ్డి సభ్యులతో సమావేశమై గతేడాది జులైలో విధుల నుంచి తొలగించేలా తీర్మానించారు. రికార్డులను కూడా అతని నుంచి స్వాధీనం చేసుకొన్నట్లు వారు పేర్కొన్నారు. అనంతరం మహేంద్రను సీఈఓగా నియమిస్తూ సొసైటీ ఛైర్మన్, సభ్యులు తీర్మానం చేసినట్లు సమాచారం. అధికారికంగా ఒకటి, అనధికారికంగా మరొకటి బిల్లు బుక్కులు సృష్టించి రైతుల నుంచి వసూలు చేసేది ఒక మొత్తం, రికార్డుల్లో రాసేది మరో మొత్తం అనే ఆరోపణలు పూర్వ సీఈఓపై వెల్లువెత్తుతున్నాయి. ఇక్కడ నిల్వ ఉంచిన ఎరువులు వర్షానికి తడిసి ముద్దగా మారాయని, తక్కువ ధరకు అమ్ముతున్నట్లు అధికారులను నమ్మించి అధిక ధరలకు విక్రయించినట్లు కూడా ఇక్కడి సిబ్బందిపై ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో ఈ సొసైటీలో సభ్యులైన రైతులకు తెలియకుండానే రుణాలు తీసుకొని అవి రుణమాఫీలో కొట్టుకు పోయేలా చూసుకున్నారనే విమర్శలు ఈ సొసైటీపై ఉన్నాయి. ఇలా ఎప్పుడూ అవినీతి మరకలతో ఈ సొసైటీ జనం నోళ్లలో నానుతుండటం ఆనవాయితీ మారింది. పంట దిగుబడుల కొనుగోళ్ల సందర్భంలోనూ ఈ సొసైటీపై అనేక ఆరోపణలు వినిపించాయి. వీటికి తోడు ఇక్కడ ఇద్దరు సీఈఓలే గత 20 ఏళ్లుగా రాజ్యమేలుతుండటం విశేషం.

ఎన్‌వోసీ ఇస్తావా..కేతన్‌గార్గ్ వద్దకు వెళ్లాలా..!

వేములపాడు సొసైటీ కార్యాలయం ఆవరణలో రాయితీ ఎరువుల విక్రయాలకు ఎన్‌వోసీ ఇస్తావా..జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ వద్దకు వెళ్లాలా అంటూ ఎలాంటి అధికారిక హోదా లేని గంగశేఖర్ పంచాయతీ కార్యదర్శితో వాదనకు దిగడం మండల వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. తానే వేములపాడు సీఈవోనని ఉదహరిస్తూ ఓ వినతి పత్రం రాసుకొని వెళ్లి



సొసైటీ కార్యదర్శి సేవలపై అసంతృప్తితో తొలగింపుకు చేసిన తీర్మానం

నిరభ్యంతర పత్రమిస్తే వ్యవసాయ శాఖ తనకు రాయితీ ఎరువుల విక్రయ బాధ్యతలిస్తుందని పంచాయతీ కార్యదర్శితో బెదిరింపు ధోరణిలో మాట్లాడటం పట్ల కార్యాలయ సిబ్బంది ఆశ్చర్యం వ్యక్తం చేయడం గమనార్హం.

ఃవేములపాడు సొసైటీకి, గంగశేఖర్‌కు సంబంధం లేదు..-నాగరాజు, సహకార సంఘాల సబ్ డివిజనల్ అధికారి.

ప్రస్తుతం వేములపాడు సహకార సొసైటీకి సీఈఓగా మహేంద్రను ఏడాది కిందట అక్కడి మేనేజ్‌మెంట్ కమిటీ తీర్మానించడం జరిగింది. గంగశేఖర్‌కు వేములపాడు సొసైటీకి ఎలాంటి సంబంధం లేదు. అతను తొండపాడులో విధులు నిర్వహిస్తున్నట్లు మాకు తెలిసింది.

ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి వేడుకలు

బాబు జగ్జీవన్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే కందికుంట

కదిరి, జులై 6 ప్రభాతవార్త

భారతదేశ మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 38వ వర్ధంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక రోడ్లు, భవనాలు అతిథి గృహంలో టిడిపి ఎస్సీ సెల్ నాయకులు రాజశేఖర్‌బాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ డా.బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ.. దేశ సమగ్రతకు జాతి సమైక్యతకు కృషి చేసి భారత రాజ్యాంగానికి కాపలాదారుడిగా వ్యవహరించి దళితుల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించిన మహానీయుడు బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని కొనియాడారు. ఎన్నో ఒత్తిడిలను తట్టుకుని ఉన్నత విద్యను అభ్యసించి అణగారిన వర్గాల నుంచి అభ్యున్నతి వైపు అన్ని వర్గాలను కూడా అడుగుల్లో నడవాలని ఆయన కోరారు. ఆయన జీవితం మనందరికీ ఆదర్శమన్నారు. ఏ సిద్ధాంతం, ఏ పట్టుదలతో పైకి వచ్చారో ఆయన భావజాలం మనందరికీ ఆదర్శనీయమన్నారు. ఆయన చూపిన మార్గంలో మనందరం మ ఉందుకు నడుద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథ్, శేషు, చంద్రశేఖర్, రఘునాథ్, చైతన్య, చిన్నప్ప, గంగాధర్, మారుతి, కళ్యాణ్, రాజులు పాల్గొన్నారు.

ఉచిత ఇసుక విధానం అమలుపై కసరత్తు

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, అధికారులు

అనంతపురం కలెక్టరేట్, జూలై 6 ప్రభాతవార్త

విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి శనివారం ఇసుక సమస్య, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్‌ప్రసాద్ సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, మైన్స్ డిడి నాగయ్య, తదితరులు పాల్గొన్నారు. వీడియోకాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఉచిత ఇసుక విధానం అమలుపై కసరత్తు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వచ్చే సోమవారం నుండి రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం అమలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తోందని, ఈ నేపథ్యంలో జిల్లాలో ఇసుక నిల్లలను పరిశీలించి పంచనామా పూర్తి చేయాలన్నారు. అత్యంత అప్రమత్తంగా వుంటూ ఉచిత ఇసుక విధానంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో ఎంత ఇసుక స్టాకు వుంది, ఎన్ని టన్నుల ఇసుక అందుబాటులో వుంది అనేది గుర్తించాలన్నారు. పారదర్శకంగా ఇసుక అందించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో సెబ్ అడిషనల్ ఎస్‌పి జి.రామకృష్ణ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఎహసాన్‌బాషా, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ కిషోర్‌రెడ్డి, డిపిఒ ప్రభాకర్‌రావు, గ్రౌండ్‌వాటర్ డిడి తిప్పేస్వామి, ఇరిగేషన్ డిఇ రాజకుమార్, తదితరులు పాల్గొన్నారు.

సమిష్టికృషితో విజయవంతంగా నడిపించగలిగాం

- జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

సమావేశంలో మాట్లాడుతున్న సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్

శ్రీసత్యసాయిజిల్లా, జులై 06, ప్రభాతవార్త ప్రతినిధి:

అందరి సమిష్టికృషితో జిల్లాను విజయవంతంగా నడిపించగలిగామని బదిలీపై వెళుతున్న శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు పేర్కొన్నారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నందు ఇక్కడి నుండి పల్నాడు జిల్లా కలెక్టర్‌గా బదిలీపై వెళుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్బాబును సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్, పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వభరత్, డిఆర్ఓ కొండయ్య, జిల్లా అధికారులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సేవలను అధికారులు కొనియాడారు. ఇన్‌చార్జ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్ మాట్లాడుతూ, కలెక్టర్ అరుణ్‌బాబు నిరాడంబరతకు మారుపేరని, ఉన్నత స్థాయి అధికారుల నుండి క్షేత్ర స్థాయి సిబ్బంది వరకు ఎటువంటి భేషజాలు లేకుండా కలుపుకొని ఎన్నో ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారన్నారు. డిఆర్ఓ కొండయ్య మాట్లాడుతూ, రాష్ట్రపతి, ప్రధానమంత్రి పర్యటనల్లోను, జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణలోను ఎలాంటి రిమార్కులు లేకుండా యంత్రాంగాన్ని పటిష్టపరచి నడిపించిన వ్యక్తి జిల్లా కలెక్టర్ పి,అరుణ్‌బాబు అనికొనియాడారు. అనంతరం జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు మాట్లాడుతూ, తనకు సంవత్సర కాలంలో అనేక కార్యక్రమాలు నిర్వహించే అవకాశం లభించిందని, రానున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్‌కు ఇక్కడ సంయుక్త కలెక్టర్‌గా పని చేసిన అనుభవం ఉందన్నారు. ఆయనకు జిల్లాపై మంచి పట్టు ఉందని, అధికారులందరూ కూడా ఆయనకు సహకరించి జిల్లా అభివృద్ధికి పాటు పడాలని సూచించారు. టిఎస్.చేతన్ ఇక్కడి నుండి బదిలీపై వెళుతున్నప్పుడు ఆయన ఇక్కడకే కలెక్టర్‌గా రావాలని చెప్పడం జరిగిందని, ఆ వాక్కు ఫలించడం ఆనందంగాఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత శాఖ అధికారులు తదితరులుపాల్గొన్నారు.

చీనీ తోటలను పరిశీలించిన శాస్త్రవేత్తల బృందం

- మర్తాడులో రైతులతో బేటి - డ్వామా హాల్‌లో అధికారులతో సమాలోచనలు - వేరుకుళ్లు రావడానికి కారణాలు ఇవే..

గార్లదిన్నె మండలం మర్తాడులో చీనీ తోటలను పరిశీలిస్తున్న శాస్త్ర వేత్తల బృందం

అనంతపురం, జులై 6 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్రస్థాయి శాస్త్ర వేత్తల బృందం శనివారం అనంతపురం జిల్లాలో పర్యటించింది. చీనీ రైతులు చీనీ పంట సాగులోనూ, చీనీ మొక్కల ఎంపికలోనూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై శాస్త్ర వేత్తల బృందం పరిశీలించడంతోపాటు రైతులతో చర్చా ఘోష్టి నిర్వహించింది. అధికారులతో కూడా ఆ బృందం సమాలోచన చేసింది. అనంతపురం శివారులోని రేకుల కుంటలో పండ్ల తోటల పరిశోధన కేంద్రం ప్రిన్సిల్ సైంటిస్ట్ డా.సుబ్రహ్మణ్యం నేతృత్వంలో వివిధ రాష్ట్రాలకు చెందిన శాస్త్ర వేత్త బృందం పర్యటించింది. ఉమ్మడి అనంతపురం జిల్లా ఉద్యాన వన శాఖ జిల్లా అధికారులు ఫిరోజ్‌ఖాన్, చంద్రశేఖర్, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి తదితర ఉద్యాన వన శాఖ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఉద్యాన వన శాఖ పరిశోధన కేంద్రాల సైంటిస్టులు, మాజీ సైంటిస్టులు ఈ బృందంలో పాల్గొన్నారు. అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం మర్తాడు తదితర గ్రామాల్లో చీనీ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను శాస్త్రవేత్తలు తెలుసుకున్నారు. వారికి తగిన సూచనలు, సలహాలు అందజేశారు. అదే సమయంలో అనంతపురంలోని జిల్లా నీటి యాజమాన్య సంస్థ సమావేశ భవనంలో ఉద్యాన వన శాఖ అధికారులతో శాస్త్రవేత్తల బృందం సమాలోచనలు చేశారు. అధికారుల అభిప్రాయాలను తీసుకుని చీనీ రైతులకు తగిన సూచనలను, సలహాలను శాస్త్రవేత్తల తెలియజేశారు.

వేరుకుళ్లు రావడానికి కారణాలు ఇవే.. :

చీనీ తోటలకు వేరుకుళ్లు రావడానికి అధిక నీరు ఇవ్వడం, డ్రిప్‌ల వద్ద మోతాదుకు మించి ఎరువులు వేయడమే ప్రధాన కారణమని శాస్త్రవేత్తలు సమావేశంలో అభిప్రాయ పడ్డారు.

అదే విధంగా నమ్మకం ఉన్న నర్సరీల వద్ద మాత్రమే మొక్కలు తెచ్చుకుని నాటాలని శాస్త్ర వేత్తలు రైతులకు విజ్ఞప్తి చేశారు. తిరుపతిలోని నిమ్మ పరిశోధన కేంద్రం సలహాలు పాటించాలని నిమ్మ పరిశోధన కేంద్రంలో రైతులకు శిక్షణ కార్యక్రమాలు సైతం నిర్వహిస్తున్నారని శాస్త్ర వేత్తలు తెలియజేశారు. చీనీ రైతులు వేరుకుళ్లు, తొలుచు పురుగుల నివారణకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తొలుచు పురుగు నివారణకు మినరల్ ఆయిల్ వాడాలని శాస్త్ర వేత్తలు విజ్ఞప్తి చేశారు. అదే విధంగా నర్సరీలో వాడే మట్టి సోలరైజేషన్ చేయాలని, ఆర్గానిక్ మల్చింగ్ చేయాలని శాస్త్ర వేత్తల బృందం రైతులకు విజ్ఞప్తి చేసింది. శాస్త్ర వేత్తల సూచనలు, సలహాలను పాటిస్తే చీనీలో తెగుళ్లు నివారించ వచ్చని అనంతపురం ఉద్యాన వన శాఖ అధికారులు ఫిరోజ్‌ఖాన్, చంద్రశేఖర్‌లు రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వైఎస్ హార్టికల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ డాక్టర్ రాజేశ్వర్ సింగ్, డిల్లీలోని ఐసిఏఆర్ మాది అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ వాస్కా సింగ్ దిల్లోన్, బెంగుళూరులోని ఐసిఏఆర్ సాయిల్ సైన్స్ మాజీ హెడ్ గణేష్ మూర్తి, న్యూ ఢిల్లీలోని ఏఎస్ఆర్‌బి మాజీ సభ్యుడు పీకే చక్రవర్తి, సోలాపూర్‌లోని ఐసిఏఆర్ మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్‌రామకృష్ణ పాల్, నాగపూర్‌చెందిన ప్రిన్సిపాల్ సంఐటిస్ట్ డాక్టర్ఏకె దాస్, అనంతపురంలోని రేగులకుంట హార్టికల్చర్ పరిశోధన కేంద్రం ప్రిన్సిపాల్ సైంటిస్ట్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, తిరుపతి, కడప ప్రాంతానికి చెందిన సీనియర్ సైంటిస్ట్‌లు డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, కేటి వెంకటరమణ తదితరులు ఈ బృందంలో ఉన్నారు.

తుంగభద్రకు భారీగా పెరిగిన వరద

- 25,556 వేల క్యూసెక్కుల నీరు రాక....

బళ్లారి, జూలై06, ప్రభాతవార్త

తుంగభద్ర జలాశయానికి వరదనీటి ప్రవాహం కొనసాగుతున్నది. శనివారంనాడు సుమారు 25,556 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదయ్యింది. ఎగువప్రాంతంలో కురుస్తున్న వర్షాల కారణంగా నాలుగైదు రోజులుగా తుంగభద్ర డ్యాంకు వరదనీటి ఇన్‌ఫ్లో పెరుగుతున్నది. డ్యాంకు ఇన్‌ఫ్లో మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకు 13.575 టీఎంసీల నీరు చేరడం విశేషం కాగా, వరదనీటి ఇన్‌ఫ్లో ప్రమాణం కూడా ఆదివారానికి భారీగా పెరిగే అవకాశం ఉంది. తుంగభద్ర జలాశయానికి ఎగువన గల తుంగా జలాశయం నుంచి 21 గేట్లు ఎత్తి 41 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేయగా, తుంగభద్ర జలాశయానికి అంతే పరిమాణంలో నీరు వచ్చి చేరుతున్నది. ప్రస్తుతం డ్యాం నీటి మట్టం 1593.19 అడుగులు కాగా, డ్యాంలో 13.575 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

గుండుమల తిప్పేస్వామి కింగ్‌మేకర్, నేను కింగ్‌నే: ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

- గత ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధిపై చర్చకు సిద్ధమా..?

మడకశిర టౌన్, జులై 6 ప్రభాతవార్త

వైకాపా ప్రభుత్వంలో ప్రస్తుతం మా ప్రభుత్వంలో తీసుకుంటున్న అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించడానికి సిద్ధమా అంటూ ఎమ్మెల్యే ఎంఎస్.రాజు వైకాపా అభ్యర్థి ఈరలక్కప్పను ప్రశ్నించారు. స్థానిక ఆర్ అండ్‌బి బంగ్లాలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ఈరలక్కప్ప నీకు నీ వెనక ఉ న్న వారికి మా పార్టీలో ఉన్న కొద్ది మంది ద్రోహులకు కూడా సమాధానం చెప్తా మీలాంటి వారు వందమంది ప్రశ్నించినా వెయ్యి మంది ప్రశ్నించినా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి అనే వ్యక్తి ఈ నియోజకవర్గంలో కింగ్ మేకర్.. ఎమ్మెల్యే ఎంఎస్‌రాజు అనే వాడు కింగ్. కింగ్ మేయర్ అంటే కింగ్‌లను తయారు చేసేవాడు ఎంతో మంది ఎమ్మెల్యేలను తయారు చేసే శక్తి తిప్పేఏస్వామికి ఉంది అన్నారు. నేను కార్‌లో వెనక కూర్చునే దానిపై మాట్లాడవు ఈరలక్కప్ప మా పార్టీకు సీనియర్ నాయకుడు తిప్పేస్వామి మా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, అలాంటి వయస్సులో పెద్దావారిని ముందు కూర్చోబెడితే నీకేంటి నేను వయస్సులో ఉన్న వారిని మధ్యలో కూడా కూర్చోబెట్టి అవసరమైతే నేను చివరన కూర్చుంటాను. దీని వల్ల నీకు కలిగే నష్టం ఏంటి నీది బానిసత్వం నాగి గౌరవం రెండిటికీ చాలా తేడా ఉంది. ఆత్మగౌరవంతో ఉద్యమంలో నుంచి వచ్చిన వాడిని నేను, నీలాంటి వారితో చెప్పించుకోవాల్సిన అవసరం లేదన్నారు. మీరు మొరిగినా, మా పార్టీలోని మరికొంత మంది ద్రోహులు మొరిగినా ఆయన ముందుర సీట్లలోనే కూర్చుంటారు. మీలాంటి వారికి సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు. కానీ మళ్లీ, మళ్ళ ఇలాంటివి మొరగకూడదని హెచ్చరిస్తున్న నా విజయానికి మా టిడిపి పార్టీకు అహర్నిశలు కృషిచేసిన వ్యక్తి గుండుమల తిప్పేస్వామి అని పేర్కొన్నారు. నీవు బానిస కాబట్టి నేను ఇతరులకు ఇస్తున్న గౌరవాన్ని గుర్తించలేకపోతున్నావన్నారు. ఇక రక్షణ ఎవరికి అన్నావు ఈరలక్కప్ప నీ బానిస కళ్లతో చూసే వాళ్లకి సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. మడకశిరలో ప్రజాస్వామ్యం గురించి నీవు మాట్లాడుతున్నావు. అసలు మీ పార్టీలో గాని మీ మాజీ ఎమ్మెల్యేకి గాని ప్రజాస్వామ్య అర్థం తెలియదన్నారు. రాజ్యాంగబద్ధంగా నడుచుకొన్నవాన్ని హక్కుల కోసం పోరాడిన పోరాట యోధున్ని అని ఆయన పేర్కొన్నారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను తొలగిస్తున్నా నేను మౌన ంగా ఉన్నానని నువ్వు పేర్కొన్నావు. మీ ఐదు సంవత్సరాల కాలంలో మీరు నియమించినటువంటి ఔట్‌సోర్సింగ్ ఉ ద్యోగుల శ్వేత పత్రం

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

విడుదల చేయండి, పది రోజుల తర్వాత మేము కూడా శ్వేత పత్రం విడుదల చేస్తాం క చ్చితంగా దళితులకు అధిక ప్రాధాన్యత కల్పిస్తాం. మీలాగా నిరుపేద దళితుల నుంచి 5 నుంచి 10 లక్షలు తీసుకోలేదని మీ గుండె మీద చెయ్యి వేసుకుని మీరు చెప్పగలరా ఈ నియోజకవర్గం ఏ చిన్న చితక పోస్టు ఇచ్చినా డబ్బులు తీసుకోవడం ఉండదు అది మీకు మాత్రమే చెందుతుంది అని ఆయన ఘాటుగా సమాధానం చెప్పారు. ఈ నెల రోజుల్లో సామాన్య ప్రజల వద్దకు వెళ్లండి గతంలో మీ ఎమ్మెల్యే పనితీరుకు కానీ, నా పనితీరుకు గాని లేదా మీ ప్రభుత్వం పనిపతీరుకు గాని మా ప్రభుత్వ పనితీరుకుగాని తెలుసుకోండి ఇందుకు చర్చకు సిద్ధమా అంటూ ఆయన సవాల్ విసిరారు. మీ యజమాని చేసిన దోపిడీ చర్చకు కూడా నేను సిద్ధం. రొళ్ల మండలంలో ప్రజాప్రతినిధుల్ని భయపెట్టినట్లు పేర్కొన్న కానీ ఒక్క విషయం గుర్తుంచుకోండి గ్రామాల్లో నీటి సమస్య పరిష్కారంలో నిర్లక్ష్యం వహించి మా ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవడానికి ప్రయత్నిస్తే మాత్రం ఉపేక్షించనని గట్టిగా చెప్పిన మాట వాస్తవమే అన్నారు. అంతే కాకుండా మహిళా అధికారులను సంబోదించేటప్పుడు గౌరవ ప్రదంగా సంబోదించి మాట్లాడాలని కూడా హెచ్చరించడం జరిగిందన్నారు. మీ నాయకుడు మీ మాజీ ఎమ్మెల్యే చేసిన అవినీతి అక్రమాలను బకటికి తీస్తాం నీకు మీ నాయకులందరికీ త్వరలోనే అందరి లెక్కలు తీస్తాం ప్రజల సమక్షంలో మీ అవినీతిని ప్రజలకు కళ్లకు కట్టినట్లు చూపిస్తూ మీ అందరికీ తగిన బుద్ధి చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి, మండల కన్వీనర్ దాసిరెడ్డి, సత్యసాయిజిల్లా మైనార్టీ అధ్యక్షులు భక్తర్, పట్టణ అధ్యక్షులు మనోహర్, కౌన్సిలర్ నరసింహరాజు తదితరులు పాల్గొన్నారు.

02ATP27_02ATP27.qxd 06-07-2024 PM 10:04 Page 1

ఫించన్ డబ్బుల కోసం భార్యను చంపిన భర్త

బత్తలపల్లి, జూలై 6 ప్రభాతవార్త

మృతురాలు లక్ష్మమ్మ

ప్రభుత్వం వృద్ధులకు ఆసరాగా వుంటుందని అందించిన ఫించన్ డబ్బులు ఆమె పాలిట శాపమైంది, కట్టుకున్న వాడే ఫించన్ డబ్బుల కోసం కాలయముడై భార్యను రొకలితో కొట్టి హతమార్చాడు. బత్తలపల్లి పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని తంబాపురం గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన హరిజన లక్ష్మమ్మ(62)ను భర్త లక్ష్మన్న ఫించన్ డబ్బుల కోసం హతమార్చాడు. లక్ష్మన్న, లక్ష్మమ్మలు భార్యా, భర్తలు. లక్ష్మమ్మ అనారోగ్యానికి గురై మంచంలో వుంటోంది. కాగా ప్రభుత్వం నుండి ఆమె నెల,నెల ఫించన్ అందుకుంటోంది. లక్ష్మన్న ఊరిలో కూలిపనులకు పోతూ దండోరా వేస్తుండవాడన్నారు. తనకు వచ్చిన డబ్బుతో మద్యం సేవిస్తుంటారన్నారు. సోమవారం లక్ష్మమ్మ రూ. 7వేలు ఫించన్ అందుకుని దాచుకుందన్నారు. మధ్యం కోసం భర్త లక్ష్మన్న ఆమెను డబ్బులు కావాలంటూ ఒత్తిడి చేయడంతో ఆమె డబ్బులు ఇచ్చేందుకు నిరాకరించిందన్నారు. దీంతో క్రోపోద్రిక్తుడైన లక్ష్మన్న రొకలితో కొట్టి హతమార్చాడు. చనిపోయిందని తెలిసిన వెంటనే పరారయ్యాడన్నారు. మృతురాలికి ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు వున్నారన్నారు. వీరిలో కుమారుడు, చిన్న కుమార్తె గ్రామంలోని జగనన్న లే అవుట్‌లో వుండగా మృతురాలు భర్తతో కలసి పాత ఇంటిలోనే వుంటున్నట్లు తెలిపారు. విషయం తెలిసిన వెంటనే ఎస్ఐ శ్రీనివాసులు తమ సిబ్బందితో గ్రామానికి చేరుకుని వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేసు నమోదు చేసుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ధర్మవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

సీజినల్ వ్యాధులు ప్రబలకుండా పకడ్బందీ చర్యలు చేపట్టండి

- రాకెట్ల, పెద్దకౌకుంట్ల పీహెచ్‌సీల వైద్యాధికారులతో ఎంపీడీఓ సుబ్బరాజు

ఉరవకొండ, జూలై 6 ప్రభాతవార్త

వైద్యాధికారి డాక్టర్ పావనితో మాట్లాడుతున్న ఎంపీడీఓ సుబ్బరాజు

మండలంలో సీజినల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్యశాఖ తరపున పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ సుబ్బరాజు సూచించారు. శనివారం ఆయన మండల పరిధిలోని రాకెట్ల, పెద్ద కౌకుంట్ల పీహెచ్‌సీలను సందర్శించి వైద్యాధికారులు డాక్టర్ పావని, డాక్టర్ లక్ష్మి చందన సిబ్బందితో సమావేశమై చర్చించారు. సీజినల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, అతిసార వ్యాధులను నియంత్రించడానికి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వ్యక్తిగత, పరిసరాల శుభ్రత, దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కలుషిత ఆహారం, నీరు సేవించడం, ఆరుబయట మలవిసర్జనవల్ల డయేరియా బారిన ఎలా పడతారో ప్రజలకు కులంకుశంగా వివరించాలని సూచించారు. అనంతరం ఎంపీడీఓ పెద్ద కౌకుంట్ల-2 సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీచేసి సిబ్బంది హాజరుపట్టి ఆధారంగా బయోమెట్రిక్ అటెండెన్స్‌ను పరిశీలించారు. పీహెచ్‌సీల సందర్శనలో సీహెచ్ఓ నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ షఫీ, చౌడప్ప, సూపర్‌వైజర్ శేఖర్, ఎంపీహెచ్ఈఓ గోవిందు తదితరులు పాల్గొన్నారు.

డయేరియాతో మరణాలు సంభవించకుండా మెరుగైన వైద్యం అందించండి

- ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీలో డీయంహెచ్ఓ డాక్టర్ ఇ.భ్రమరాంబదేవి

ఉరవకొండ, జూలై 6 ప్రభాతవార్త

ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో డయేరియా రోగుల వార్డును పరిశీలిస్తున్న డీయంహెచ్ఓ డాక్టర్ ఇ.భ్రమరాంబదేవి

డయేరియాతో మరణాలు సంభవించకుండా రోగులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డీయంహెచ్ఓ) డాక్టర్ ఇ.భ్రమరాంబదేవి సూచించారు. శనివారం ఆమె నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలోని ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ గంగాధర్ తదితరులతో మాట్లాడుతూ డయేరియా కేసుల గూర్చి ఆరా తీయగా శుక్రవారం 16, శనివారం 4 కేసులు నమోదు అయ్యాయని ఆయన డీయంహెచ్ఓకు వివరించారు. పట్టణ, గ్రామాల్లో డయేరియా గూర్చి ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట ఇంచార్జ్ డెమో త్యాగరాజు, హెల్త్ ఎడ్యుకేటర్ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

దాడులు, కక్షసాధింపులు కాదు.. అభివృద్ధిపై దృష్టి పెట్టాలి

- వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ వై.ప్రణయ్‌రెడ్డి

ఉరవకొండ, జూలై 6 ప్రభాతవార్త

కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ వై.ప్రణయ్‌రెడ్డి

ప్రజలు అధికారమిచ్చింది ప్రతిపక్ష పార్టీ నాయకులు, కార్యకర్తలపై దాడులుచేసి కక్షపూరితంగా వ్యవహరించమని కాదని అభివృద్ధి చేయమనని తెలుగుదేశం పార్టీ నాయకులు గుర్తు పెట్టుకోవాలని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి తనయుడు, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ వై.ప్రణయ్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శనివారం పార్టీ శ్రేణులతో సమావేశం అనంతరం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ఉరవకొండ నియోజకవర్గంలో గత నెలరోజులుగా వైఎస్సార్‌సీపీ శ్రేణులే లక్ష్యంగా టీడీపీ నాయకులు దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని దీన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై పోలీసుల సమక్షంలోనే దాడులు జరుగుతున్నా వారు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. నియోజకవర్గాన్ని ఎలా అభివృద్ధి చేయాలి, ఓట్లు వేసి గెలిపి ంచిన ప్రజలకు ఎలా మంచి చేయాలని ఆలోచించాలిగాని ఇలా కక్ష సాధింపు చర్యలకు దిగడం మంచిది కాదని హితవు పలికారు. దాడులు ఇదేవిధంగా కొనసాగితే రెట్టింపు ప్రతిఘటన తప్పదని వై.ప్రణయ్‌రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యం.నరసింహులు, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ కె.గోవిందు, మోపిడి సర్పంచ్ సిద్దప్ప, పార్టీ పట్టణ అధ్యక్షులు ఏ.సి.ఎర్రిస్వామి, మాజీ జెడ్పీటీసీ ఎస్.తిప్పయ్య, పార్టీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు యం.బసవరాజు, ఎంపీటీసీ ఈడిగ ప్రసాద్, వార్డు సభ్యుడు పి.శర్మస్, నాయకులు రాయంపల్లి ఎర్రిస్వామిరెడ్డి, బూదగవి ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవారి ప్రాకారోత్సవం

ఉరవకొండ, జూలై 6 ప్రభాతవార్త

శ్రీదేవి, భూదేవి సమేత లక్ష్మీనరసింహుని ప్రాకారోత్సవం దృశ్యం

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరం ఆషాడ శుద్ధ పాడ్యమి శనివారం సాయంత్రం లక్ష్మీనరసింహుని ప్రాకారోత్సవం వైభవంగా, కన్నుల పండువగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత నృసింహ స్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీరి ్చగా ప్రధానాలయం చుట్టూ ప్రదక్షిణ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించి మోక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీని జయప్రదం చేయండి

- ఏకలవ్య జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

చెన్నేకొత్తపల్లి, జూలై 6 ప్రభాతవార్త

మాట్లాడుతున్న ఎరుకుల సంఘాల నాయకులు

ఎరుకల ఆరాధ్య దైవమైన ఏకలవ్య జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ర్యాలీని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ ఎరుకుల, ప్రజా పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గుజ్జల సురేష్ పిలుపునిచ్చారు. శనివారం, మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అలాగే మానిటరింగ్ కమిటీ సభ్యులు అలాగే ఆంధ్రప్రదేశ్ ఎరుకుల ప్రజా పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జల సురేష్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ఎరుకుల ప్రజాపోరాట సమితి ఆధ్వర్యంలో సోమవారం సత్యసాయి జిల్లా కేంద్రంలో సత్యమ్మ స్వామి దేవాలయం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లడం జరుగుతుందన్నారు. ర్యాలీ అనంతరం కలెక్టర్‌కి వినతిపత్రం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఎరుకల ఆరాధ్య దైవం, ఎరుకల జాతి మూల పురుషుడైనటువంటి ఏకలవ్య జయంతిని ప్రతి సంవత్సరం ఆషాఢ మాసం తొలి ఏకాదశి రోజున నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇతర కులాల మూల పురుషుల జయంతులు ప్రభుత్వం ఏ విధంగా అయితే నిర్వహిస్తుందో అదే విధంగా ఎరుకుల జాతి మూల పురుషుడు, ఎరుకల జాతి ఆరాధ్య దైవం ఏకలవ్య జయంతిని ప్రభుత్వ అధికారికంగా నిర్వహించాలని కలెక్టర్‌కి మెమోరాండం ఇవ్వడం జరుగుతుందన్నారు. కనుక యావన్మంది ఎరుకల కులస్తులు ర్యాలీలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమలో ఆంధ్రప్రదేశ్ ఎరుకుల ప్రజా పోరాట సమితి సభ్యులు ఎరుకల సోదర, సోదరీమణుల అందరూ కూడా పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఎరుకుల ప్రజా పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులైన ఎరుకల శంకర్, నాయకులు ఎ రుకల రుద్ర, పోలయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

అణగారినవర్గాల అభ్యున్నతికి జగ్జీవన్‌రామ్ కృషి అజరామరం

- జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పించిన ఎంఆర్‌పీఎస్

ఉరవకొండ, జూలై 6 ప్రభాతవార్త

జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఎంఆర్‌పీఎస్ నాయకులు

అణగారినవర్గాల అభ్యున్నతికి బాబు జగ్జీవన్‌రామ్ చేసిన కృషి అజరామరమని ఎంఆర్‌పీఎస్ నాయకులు కొనియాడారు. దివంగత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ 38వ వర్ధంతి సందర్భంగా శనివారం పట్టణంలోని క్లాక్‌టవర్ కూడళి లోగల ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 1935లో దళితుల సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ స్థాపనలో కీలకపాత్ర పోషించారన్నారు. 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికై ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు రాజు, చెన్నప్ప, వెంకటేశులు, సురేష్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పించిన డీజీహెచ్ఎస్ఎస్ నాయకులు : బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి దళిత గిరిజన హక్కుల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మీనుగ గోపాల్ ఆధ్వర్యంలో నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్, నాయకులు వెలిగొండ జి.నాగరాజు, అంబేద్కర్ సేన రాష్ట్ర నాయకులు బి.రమేష్, వీసీకే నాయకులు మహేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఫోక్సో కేసు నమోదు

- దర్యాప్తు చేస్తున్న డిఎస్పీ

అగళి, జూలై 6 ప్రభాతవార్త

దర్యాప్తు చేస్తున్న డిఎస్పీ బాజీజాన్ సైదా, సిఐలు

మండలంలో ఫోక్సో కేసు నమోదైనట్లు డిఎస్పీ బాజీజాన్ సైదాతోపాటు సిఐలు మనోహర్, రాజ్‌కుమార్, ఎస్ఐ వీరేష్ తెలిపారు. మండల పరిధిలోని ఇనగలూరు గ్రామంలో ముద్దాయి రవిచంద్రపై ఫోక్సో కేసు నమోదైందని, ఆ కేసు దర్యాప్తు నిమిత్తం అగళి స్టేషన్‌కు వచ్చినట్లు డిఎస్పీ తెలిపారు. బాలికలపై లైంగిక వేదింపులు, అత్యాచారం, అత్యాచార ప్రయత్నం లాంటివి చేస్తే ఫోక్సో కేసు నమోదు చేస్తామని డిఎస్పీ తెలిపారు. ఇనగలూరుకు చెందిన రవిచంద్రపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వీరి వెంట ఎఎస్ఐ శ్రీరాములు, సిబ్బంది ఉన్నారు.

కస్తూర్బా గురుకుల పాఠశాలలో సీట్లను పెంచాలి

- టిఎన్ఎస్ఎఫ్ నాయకులు జవనడుకు రంగ

గుడిబండ, జూలై 6 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న రంగా యాదవ్

మడకశిర నియోజకవర్గంఓలని ఎంజెపి, కేజిబివి పాఠశాల విద్యా విభాగంలో ప్రక్షాళన జరగాలని టిఎన్ఎస్ఎఫ్ నాయకుడు జవనడుకు రంగాయాదవ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే వెనుకబడిన ప్రాంతమైన మడకశిర నియోజకవర్గంలో పేద మధ్య తరగతి విద్యార్థులకు సీట్లు పెంచడానికి అవకాశాలు, సౌకర్యాలు ఉన్నా సీట్లు పెంచడంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో గత ప్రబుత్వంలోని పాలకులు విఫలమయ్యారని, కావున ప్రస్తుత కూటమి ప్రభుత్వం దృష్టి సారించి నియోజకవర్గంలోని విద్యార్థులకు సీట్లు పెంచి పేద విద్యార్థులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు.

పర్యావరణ పరిరక్షణ నైతికబాధ్యత

గుత్తి, జూలై 6 ప్రభాతవార్త

మొక్కలు నాటుతున్న దృశ్యం

నేటి సమాజంలో కాలుష్యాన్ని నియంత్రించేందుకు పర్యావరణాన్ని సమతుల్యం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి పిలుపు మేరకు అమ్మకు ఒక మొక్క కార్యక్రమాన్ని పురస్కరించుకుని శనివారం పట్టణ శివారులో మొక్కలునాటే కార్యక్రమాన్ని వారు చేపట్టారు. ఈ సందర్భంగా 116 మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మాకం శ్రీకాంత్, కిషోర్, ఆదర్శ రైతు గోపాల్, నాయకులు మంజునాథ్, సుదర్శన్, లక్ష్మినారాయణ, కాసుల అశోక్, ప్రసాద్, రంగనాథ్, వేణుగోపాల్, రజిని, గుత్తికోట సంరక్షణ సమితి కన్వీనర్ విజయభాస్కర్‌చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

గుత్తి వైద్యశాలకు రూ.20వేలు విలువైన ట్యాంకులు వితరణ

గుత్తి, జూలై 6 ప్రభాతవార్త

ట్యాంకులను అందచేస్తున్న దృశ్యం

పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో రోగుల సౌకర్యార్థం శనివారం ఆర్ఎంపి డాక్టర్ శేఖర్ 20 వేల రూపాయల విలువ చేసే ట్యాంకులను అందచేశారు. రోగులు, వారి కోసం వచ్చే బంధువుల సౌకర్యార్థం వీటిని అందచేయడం జరిగిందని, 2 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన ట్యాంకులతో పాటు పైపులు, ఇతర సమాగ్రికి ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ యల్లప్పకు అందచేశారు. ఈ సందర్భంగా దాతను ఆయన అభినందించారు.

ముళ్లకంపలు తొలగించి వెళ్లడానికి దారి చూపండి

అమరాపురం, జూలై 6 ప్రభాతవార్త

దారికి అడ్డుగా ముళ్లకంపలు వున్న దృశ్యం

మండలంలోని హేమావతి గ్రామ పంచాయతీ పరిధిలోని హోసహట్టి గ్రామంలో మా పొలంలకు వెళ్లే దారికి ముళ్లకంపలు వేసి అడ్డంగిచారని తనకు న్యాయం చేయాలని లేట్ ఉమేష్ భార్య శంకరమ్మ ఆవేదన వ్యక్తంచేశారు. వారసత్వంగా సంక్రమించిన భూమిలో ఇళ్లు నిర్మాణం చేస్తున్నామని ఈ దారి గుండా మా తాత ముత్తాల కాలం నుండి పొలంకు వెళ్లే వారమన్నారు. అయితే దీనికి ఎలాంటి సంబంధం లేని వ్యక్తులు ఆర్‌అండ్‌బి రోడ్డు పక్కన వుననన మా పొలంకు వెళ్లే దారిని కంపచెట్లు వేసి మాకు వెళ్లడానికి దారి లేకుండా చేశారని ఆమె పేర్కొన్నారు. మా చిన్నపిల్లలు పాఠశాలకు వెళ్లడానికి కూడా దారి లేకుండా చేసి మాకు నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కంపను తీసువేయడానికి వెళితే మాపై గొడవకు వస్తారని తెలిపారు. దీనిపై స్థానిక పోలీసుస్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేశామని ఆమె పేర్కొన్నారు. స్థానిక పోలీసులు చొరవ తీసుకుని మా కుటుంబసభ్యులు వెళ్లడానికి కంపచెట్లు తొలగించి సమస్య పరిష్కరించాలని ఆమె కోరారు.

పాఠశాలలో విద్యుత్ సరఫరా అంతరాయంతో నీటి కొరత

అమరాపురం, జూలై 6 ప్రభాతవార్త

ప్రధానోపాధ్యాయుడు తిప్పేస్వామి

మండలంలోని హేమావతి ఉన్నత పాఠశాలలో గత ఐదు రోజులుగా విద్యుత్ సమస్య కారణంగా నీటి కొరత ఏర్పడినట్లు ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు తిప్పేస్వామి, పాఠశాల సిబ్బంది పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 220 మంది విద్యార్థులు చదువుతున్నారని వీరికి మధ్యాహ్న భోజనం తయారీ చేయడానికి తాగునీటి కొరత తీవ్రంగా వేధిస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా నీటి కొరతతో విద్యార్థులు టాయిలెట్లకు వెళ్లడానికి కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. నీటి కొరత విషయాన్ని ఉన్నతాధికారుల కూడా తెలియచేశామని సత్వరమే విద్యుత్ సమస్యను పరిష్కరించి విద్యార్థులకు నీటి సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు.

బాబు జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకోసం కృషి చేద్దాం

బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అమరాపురం, జూలై 6 ప్రభాతవార్త

మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ 116వ వర్ధంతిని పురస్కరించుకుని అమరాపురం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ ఎన్.గణేష్, నియోజకవర్గం ఎస్‌సి సెల్ అధ్యక్షులు జయకుమార్ మాట్లాడుతూ నిరంతర శ్రామికుడు, స్వాతంత్ర్య సమరయోధుడు సంఘసంస్కర్త 40 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా కేంద్ర మంత్రిత్వశాఖలో పనిచేసి దేశంలో గుర్తింపు పొందిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి సెల్ మండల అధ్యక్షులు చెన్నప్ప, బిసి సెల్ నియోజకవర్గం కార్యదర్శి గురుసిద్ధప్ప, తెలుగుదేశం పార్టీ నాయకులు మంజునాథ్, గుణేహళ్లి దయానంద, అగ్రహారం సిద్ధేశ్వర, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షులు రఘుయాదవ్, ఎల్ఐసి నాగరాజు, తెలుగుయువత నియోజకవర్గం ఉపాధ్యక్షులు పి.నాగరాజు, దళిత నాయకులు ఓంకార్, లింగరాజు, సతీష్‌కుమార్, మంజునాథ్, విశ్వ, కృష్ణమూర్తి, నీలకంఠ, రాజా, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌విజిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఏక్ షెడ్ మా కే నామ్

కళ్యాణదుర్గం టౌన్, జూలై 6 ప్రభాతవార్త

మొక్కలు నాటుతున్న దృశ్యం

ఏక్ షెడ్ మాకే నామ్ అమ్మకోసం-ఒక చెట్టు అనే కార్యక్రమం ఎస్‌విఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్థానిక సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీహరినాథ్ ముఖ్య అతిథిగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం ప్రతి విద్యార్థి ఒక మొక్క నాటి, వాటిని రక్షించాలి తద్వారా పర్యావరణాన్ని రక్షించే క్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.జయరామిరెడ్డి

అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మాట్లాడుతూ.. సమాజంలో ప్రతి వ్యక్తి కూడా మొక్కలు నాటి వాటిని సంరక్షించే జాగ్రత్తలు తీసుకోవాలి, ప్రభుత్వ కళాశాలలో జాతీయ సేవా పథకం కింద మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి ఒక్క వ్యక్తి అమ్మ కోసం ఒక మొక్క నాటే కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, అభ్యర్థులందరూ పాలుపంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓలు డాక్టర్ కె.శ్రీధర్, రవిశంకర్, అధ్యాపకులు షోకత్ అలీ, లక్ష్మినారాయణ, గురుమోహన్, పిడి జయరామప్ప ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పెంపుడు జంతువులకు వైద్య చికిత్సలు

శెట్టూరు, జూలై 6 ప్రభాతవార్త

వైద్య చికిత్సలు అందజేస్తున్న దృశ్యం

ప్రపంచ జూనోసిస్ దినోత్సవ సందర్భంగా శెట్టూరు పశువైద్యశాలలో 20 పెంపుడు కుక్కలకు ఏఆర్‌వి వ్యాక్సిన్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏడి నాగలింగేశ్వర్‌రెడ్డి, ఏహెచ్ఎల్ ఎన్టి చౌదరి, పార్థసాయిశ్రీనివాసులు, నాగరాజు రేఖ పాల్గొన్నారు. పెంపుడు కుక్కల యాజమాన్యం వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని శెట్టూరు సహాయ సంచాలకులు తెలిపారు.

ఘనంగా అంతర్జాతీయ సహకార దినోత్సవం

బ్రహ్మసముద్రం జూలై 06 ప్రభాతవార్త,

జండా ఆవిష్కరణ చేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని భైరవానితిప్ప ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో శనివారం అంతర్జాతీయ 102 సహకార దినోత్సవంను ఘనంగా జరుపుకోన్నారు.సహకార సంఘం జండాను ఆవిష్కరించిన అనంతరం ప్రజలకు అత్యంత అందుబాటులోవుంటూ వ్యవసాయ రుణాలు రైతులకు అందించి వ్యవసాయంలో రుణాల ద్వారా అధిక ప్రయోజనాలను పొందుతూ రైతులకు సహకారం అందిస్తున్న ఈ సంఘం 102వ దినోత్సవం జరుకోవడం ఎంతో సంతోషంగా వుందని అధికారులు అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు కళాచారి,ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థి వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం

శెట్టూరు, జులై 6 ప్రభాతవార్త

ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

నిరుపేద విద్యార్థి వైద్య ఖర్చులకు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దేనాయక్ ఆర్థిక సాయం అందించారు. శనివారం శెట్టూరు మండలం మాకొడికి గ్రామానికి చెందిన హరిజన శంకరప్ప, నీలమ్మ దంపతుల కుమారుడు ఆదిత్య (10 సంవత్సరాలు) 4వ తరగతి చదువుతున్నాడు. వీరిది చాలా నిరుపేద కుటుంబం ఆదిత్య అను విద్యార్థి ఆడుకుంటూ ప్రమాదవశాత్తు పడి వెన్నముఖ, కుడి కాళ్లు దెబ్బతిని నడవలేని స్థితిలో ఉన్నాడు. ఆదిత్యను కళ్యాణదుర్గంలోని ఆర్‌డిటి ఆసుపత్రిలో చూపించగా మెరుగైన వైద్యం కోసం బెంగుళూరు వెళ్లమని డాక్టర్లు సూచించి నెల రోజులైంది. వైద్య ఖర్చులు ఆర్‌డిటి వారే భరిస్తారని తెలిపారు. బెంగుళూరు వెళ్లడానికి చేతిలో చిల్లి గవ్వకూడా లేదని దిక్కుతోచని స్థితిలో ఉండగా గ్రామ యువకులు అదే రగామంలో పని చేస్తున్న ఉపాధ్యాయుడు బద్దేనాయక్‌కు విషయం తెలియజేయగా తక్షణం స్పందించి 15వేలు నగదును అందజేసి రేపటి రోజు బెంగుళూరు వెళ్లమని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సతీస్, ఓబులేసు, రాము, చిరంజీవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

లేపాక్షి, జూలై 6 ప్రభాతవార్త

మొక్కలు నాటుతున్న దృశ్యం

మండలంలోని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటా

03ATP06_03ATP06.qxd 06-07-2024 PM 10:05 Page 1

జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయ్నం

- జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

జగజ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న జడ్పి చైర్మన్ గిరిజమ్మ

అనంతపురం సిటీ, జులై 6 ప్రభాతవార్త

దేశ తొలి ఉప ప్రధాని బాబుజగ్జీవన్‌రామ్ అందించిన సేవలు చిరస్మరణీయమని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ క ఒనియాడారు. జిల్లా పరిషత్ కార్యాలయంలోని తమ ఛాంబర్‌లో బాబుజగ్జీవన్‌రామ్ 38వ వర్ధంతి సందర్భంగా జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమసమాజ స్థాపన కోసం బాబు జగ్జీవన్‌రామ్ అంకిత భావంతో కృషి చేశారన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా తొలి ఉప ప్రధానిగా దేశానికి ఎన్నో సేవలు చేశారని వారు కొనియాడారు. ప్రజలంతా బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాలకు అనుగుణంగా పని చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఈఓ లలితా భ్రాయితోపాటు పలువురు ఏఓలు, జడ్పి ఉద్యోగులు పాల్గొన్నారు.

బహుజనుల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్

- ఘనంగా 38వ వర్ధంతి జెఎసి సాకే హరి

బాబు జగ్జీవన్‌రామ్‌కు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జులై 6 ప్రభాతవార్త

బహుజనుల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాలను ఎప్పటికీ మర్చి పోలేమని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాకే హరి పేర్కొన్నారు. శనివారం సప్తగిరి సర్కిల్‌లోని బాబు జగ్జీవన్‌రామ్ 38వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి జెఏసి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సాకే హరి మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం, పేద ప్రజలకు సంక్షేమ అభివృద్ధిని సాధించి పెట్టిన బాబు జగ్జీవన్‌రామ్‌ను భారతదేశ పౌరులు ఎప్పటికీ మర్చి పోలేరని కొనియాడారు. చిన్నతనం నుండే ప్రజలకు సేవలందిస్తూ దేశ ఉప ప్రధానిగా న్యాయ పండితుడుగా రాజీకయ కోవిదుడుగా అనేక ఉన్నత స్థానాలను అధిరోహించిన గొప్ప మహనీయులని చాటి చెప్పారు. తుది శ్వాస వరకు పేద ప్రజల కోసం పని చేసిన బాబు జగ్జీవన్‌రామ్ ఆలోచన విధానాలను యువత ముందుకు తీసుకుపోవడానికి ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో జేఏసి నాయకులు దాసరి రామాంజినేయులు, సుంకన్న, వన్నూరప్ప, నాగరాజు, ఓబులేసు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినిలకు డయేరియాపై అవగాహన సదస్సు

- మండల వైద్యాధికారి డాక్టర్ శంకర్ నాయక్

కెజిబివి విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

శింగనమల, జులై 6 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కెజిబివి విద్యార్థినీలకు శనివారం తరిమెల వైద్యాధికారి డా.శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో డయేరియాపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు డయేరియా లక్షణాలు, వ్యాధిరాకుండా తీసుకోవాల్సిన లక్షణాలు, వ్యక్తిగత పరిశుభ్రత, చేతుల పరిశుభ్రత పద్ధతులు, పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. డయేరియా నియంత్రణలో భాగంగా తాగునీరు ట్యాంకులను, వంటశాలను పరిశీలించి కెజిబివి వంట సిబ్బందికి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. అనంతరం మండల కేంద్రంలోని కమ్యునిటీ ఆసుపత్రిని సందర్శించి రోగుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు సూపర్‌వైజర్ అశ్వర్థనారాయణ, ఏఎన్ఎం శైలజా, హెల్త్ ప్రొవైడర్ దివ్యభారతి, ఆశావర్కర్లు, కెజిబివి సిబ్బంది పాల్గొన్నారు.

ఆదర్శనాయుడు బాబు జజ్గీవన్ రామ్

ఘనంగా నివాళులర్పించిన టిడిపి నాయకులు

అనంతపురం రూరల్,జూలై06ప్రభాతవార్త

బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

భారత స్వాతంత్ర సమర యోధుడు, దళిత తోటి ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ నేటీ తరానికి ఆదర్శనీ యుడని టిడిపి ఎస్సీ సెల్ నగర అధ్యక్షులు సాకే వెంకటేష్ పేర్కొన్నారు. బాబు జగజ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్య క్రమం డి.నరసింహ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా దివంగత మాజీ జెడ్పి చైర్మన్ చమన్ సాబ్ కుమారుడు డాక్టర్ ఉమర్ ముక్తియర్,సాకే వెంకటేష్ హజరైయ్యారు. ఈ స ందర్భంగా వారు మాట్లాడుతూ భారత స్వాతంత్ర సమరయోధుడులో అత్యంత ప్రజాదరణ పొందిన నాయకుడు బాబు జగజ్జీవన్ రామ్ అన్నారు. నేటి యువత ఆయన ఆశయాలకు అను గుణంగా పనిచేయాలన్నారు. ఆయన దేశానికి చేసిన సేవలు మరవలేని వన్నారు. ఈ కార్యక్రమంలో రాజేష్ రాయల్,సాకే చంద్రశేఖర్,సందీప్ రాయల్,శేఖర్, అమర్, శివ, శ్రీనివాసులు, చాంద్‌బాష, తదితరులు పాల్గొన్నారు.

సోషియల్ వెల్ఫేర్ జెడికి కృతజ్ఞతలు

అనంతపురం న్యూటౌన్, జులై 6 ప్రభాతవార్త

ఉరవకొండ అసిస్టెంట్ సోషియల్ వెల్ఫేర్ ఆఫీసర్ కార్యాలయంలో ఆఫీసు సబార్డినేటర్‌గా పని చేస్తున్న వై.శేఖర్‌కు జూనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి కల్పించిన సోషల్ వెల్ఫేర్ జేడి మధుసూధన్ రావుకు కృతజ్ఞతలు త ఎలియజేస్తున్నట్లు ఎస్సీ హాస్టల్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎం.తిప్పయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆఫీసు సబార్డినేటర్‌కు పదోన్నతి ఇచ్చిన విషయంలో తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. తాజాగా కొత్తగా వచ్చే జిల్లా అధికారులు కూడా భవిష్యత్తులో నాలుగో తరగతి ఉద్యోగుల సంఘంకు, నాలుగో తరగతి ఉద్యోగులకు ఇదే తరహాలోనే సహాయ, సహకారాలు అందించాలని కోరుతున్నామన్నారు.

ఇన్‌వెస్టర్ (విద్యార్థి నాయకత్వం ఎన్నిక) కార్యక్రమం

విద్యార్థి నాయకత్వం ఎన్నిక కార్యక్రమంలో దృశ్యం

అనంతపురం, జులై 6 ప్రభాతవార్త బ్యూరో

స్థానిక రామచంద్రనగర్‌లోని సెయింట్ అగస్టీన్ పాఠశాలలో ఇన్‌వెస్టర్ కార్యక్రమం (విద్యార్థి నాయకత్వం ఎన్నిక) ఘనంగా జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్‌సుజాత ఎన్నికైన విద్యార్థినులకు అభినందనలు తెలిపారు. నగర డిప్యూటి డిఇఓ శ్రీశ్రీనివాస్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. కార్మిల్ మాత చర్చి ఫాదర్ జోసఫ్, సిస్టర్ అనంతా, ఆఫీస్ అడ్మిని స్ట్రేటర్ సిస్టర్ సంధ్యారాణి ఈ కార్యక్రమానికి ఆహ్వానితులుగా విచ్చేశారు. డిప్యూటీ డిఇఓ నూతనంగా ఎన్నికైన ప్రధాన నాయకురాలైన ఝాన్సీ 9వ తరగతి బాలికకు, సహ ప్రధాన నాయకురాలైన నష్రా 8వ తరగతి బాలికను అభినందిస్తూ బ్యాడ్జీలు బహుకరించారు. నాయకత్వ లక్షణాల గురించి డిప్యూటీ డిఇఓ చక్కటి సందేశాన్ని అందించారు. ఫ్రాదర్ జోసఫ్ ఈ సందర్భంగా పిల్లలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశ్శారు. గత సంవత్సర విద్యార్థిని నాయకులైన భావిక, తేజ వారి స్వీయ అనుభవాలను, సలహాలను విద్యార్థులతో పంచుకున్నారు.

భారత్ బాస్కెట్‌బాల్ టీంకు ద్వారకానాథ్‌రెడ్డి ఎంపిక

ద్వారకానాథ్‌రెడ్డి

అనంతపురం కల్చరల్, జులై 6 ప్రభాతవార్త

అంతర్జాతీయ స్థాయిలో జరిగే బాస్కెట్‌బాల్ పోటీలకు భారత్ టీం తరుపున అనంతపురం చెందిన ద్వారకానాథ్‌రెడ్డి ఎంపికయ్యారు. ఇతని ఎంపిక పట్ల శనివారం నగరంలోని ద్వారకానగర్‌లో గత వారి నివాసంలో కుటుంబ సభ్యులు సంబరాలు జరుపుకున్నారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ద్వారకానాథ్‌రెడ్డి తండ్రి ద్వారకా హరినాథ్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఈనెల 10 నుంచి 13 వ తేది వరకు శ్రీలంకలోని కొలొంబో జరగనున్న సాబ బాస్కెట్‌బాల్‌పోటీలకు అండర్-18 జట్టుకు తమ కుమారుడు ద్వారకానాథ్‌రెడ్డి ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు. తాత ద్వారకా చలమారెడ్డి పేరును నిలబెట్టారని ఆనందం వెలిబుచ్చారు. 18 ఏళ్లకే జూనియర్స్ విభాగంలో జాతీయ స్థాయిలో ఎంపిక కావడం చాలా అరుదైన విషయమని, ఏపి నుంచి అనంతపురం నగరానికి చెందిన బాలుడు ఎంపికైనట్లు కోచ్ తెలిపారు. శ్రీలంకలో జరగబోయే మ్యాచ్‌లో విజయవంతమైన ప్రదర్శన చేసి కుటుంబ సభ్యులకు, ఆంధ్రప్రదేశ్, భారతదేశానికి మంచి పేరు తీసుకురావాలని కుటుంబ సభ్యులు కోరారు. ద్వారకానాథ్‌రెడ్డి మరిన్ని విజయాలు అందుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ద్వారకానాథ్‌రెడ్డి తల్లి చంద్రిక, చెల్లెలు దీప్తారెడ్డి, నానమ్మ, ఈశ్వరమ్మ, పెద్దనాన్న చంద్రమోహన్‌రెడ్డి, పెద్దమ్మ, భారతి అత్తమామలు డాక్టర్ టీసి రామలింగారెడ్డి, డాక్టర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

'ఆదర్శ యువత - ఆదర్శ సమాజం' పోస్టల్ ఆవిష్కరణ

పోస్టల్‌ను ఆవిష్కరిస్తున్న ఐవైఎం నాయకులు

అనంతపురం, జులై 6, ప్రభాతవార్త ప్రతినిధి

ఐడియల్ యూత్ మూవ్‌మెంట్(ఐవైఎం) అనంతపురం శాఖ ఆధ్వర్యంలో ఆదర్శ యువత, ఆదర్శ సమాజం పోస్టల్‌ను శనివారం ఆదర్శనగర్‌లోని ఐవైఎం కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐవైఎం అనంతపురం రాష్ట్ర నాయకులు హబీబ్ మాట్లాడుతూ ఈ నెల 5వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ఆదర్శ యువత- ఆదర్శ సమాజం పేరిట రా ష్ట్ర వ్యాప్త కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఈ క్యాంపెయిన్‌ను నిర్వహించనున్నట్టు చెప్పారు. దేశ జనాభాలో 54 శాతం మంది యువతే ఉన్నారని అన్నారు. వారిలో నైతిక విలువలు తీసుకొచ్చి సమాజాన్ని ఉత్తమంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు తెలిపారు. ఉత్తమ సమాజ స్థాపనకు యువత ఐవైఎంలో చేరాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐవైఎం అనంతపురం అధ్యక్షులు ఫిరోజ్‌ఖాన్, జమాఅతే ఇస్లామీ హింద్ జిల్లా అధ్యక్షులు రఫీ, ఐవైఎం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బిసి హాస్టల్ వర్కర్‌పై చర్యలు తీసుకోవాలి

- డిడికి కోరిన పిఎస్ఎఫ్ఐ నాయకులు

అనంతపురం న్యూటౌన్, జులై 6 ప్రభాతవార్త

డిడికి వినతిపత్రం అందజేస్తున్న పిఎస్ఎఫ్ఐ నాయకులు

విద్యార్థులకు చిత్రహింసలు పెడుతున్న బిసి హాస్టల్ వర్కర్ హాస్టల్ వార్డెన్ల పర్యవేక్షణ లోపంతో విద్యార్థులపై వర్కర్ల పెత్తనం ఎక్కువైందని వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని పిఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ ఆలం, పిఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ప్రతిభ భారతి మాట్లాడుతూ.. అనంతపురం నగరంలో 3వ రోడ్డులో ఉన్న బిసి హాస్టల్‌లో వర్కర్ కూరగాయాలు కట్ చేయలేదని, నీటి ట్యాంకు శుభ్రం చేయలేదని, నిత్యవసర సరుకులు తెమ్మని చెప్తే, విద్యార్థులు చెప్పిన ఆ పనులు చేయలేదని కోపంతో వారిపై ఇష్టానుసారంగా కట్లతో, నీటి పైపులతో, వంట గెరిటలతో గాయాలు అయ్యే విధంగా కొట్టడం దారుణమన్నారు. విద్యార్థులను చిత్రహింసలు పెడుతున్న వర్కర్‌ను వెంటనే విధుల నుంచి తొలగించాలి. హాస్టల్ పర్యవేక్షణ గాలికి వదిలేసిన వార్డెన్‌ను సస్పెండ్ చేయాలని బిసి హాస్టల్ విద్యార్థులతో కలిసి పిఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం తరపున బిసి వెల్ఫేర్ డిడిని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎస్ఎఫ్ఐ నాయకులు, హాస్టల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గైనకాలజీకి అదనంగా రెండు పీజీ సీట్ల మంజూరు

- వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్.మాణిక్యరావు

అనంతపురం, జులై 6 ప్రభాతవార్త ప్రతినిధి

ప్రభుత్వ మెడికల్ కళాశాల, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని గైనకాలజీ విభాగానికి అదనంగా రెండు పీజీ సీట్లను నేషనల్ మెడికల్ కమిషన్ మంజూరు చేసినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.మాణిక్యరావు తెలిపారు. గైనకాలజీ విభాగానికి ఇది వరకు 12 పీజీ సీట్లు మొదటి ప్రయత్నంలోనే మంజూరు అవ్వగా, ఆ తర్వాత జరిగిన నేషనల్ మెడికల్ కమిషన్ ఇన్స్పెక్షన్‌లో వసతుల లేమి వలన రెండు పీజీ సీట్లను కట్ చేయడం జరిగింది. మళ్ళ ఆ పనులను సమకూర్చడంతో ఈ సారి నేషనల్ మెడికల్ కమిషన్ ఎట్టకేలకు కోల్పోయిన రెండు పిజి సీట్లను మంజూరు చేయడం జరిగిందని, ఈ సంవత్సరం పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యలో మరో ఇద్దరు చేరడానికి అవకాశం ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. రానున్న రోజుల్లో మిగిలి ఉన్న టిబి అండ్ చెస్ట్ విభాగానికి, సూపర్ స్పెషలిటీ ఆసుపత్రిలోని న్యూరో సర్జరీ విభాగానికి ఎంసిహెచ్ సీట్లు కూడా వస్తాయన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గైనకాలజిస్టు విభాగ సిబ్బంది పిసీ జీట్లు రావడంలో క్రియాశీలక పాత్ర పోషించి, అతి విలువైన సూచనలతో ఎస్ఎంసి ఎత్తి చూపిన లోపాలను అధిగమనించడంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మాణిక్యరావు చొరవ సహకారం మరువలేనిదని, గైనకాలజి విభాగం వైద్యులు సంతోషం వెలిబుచ్చి కృతజ్ఞతలు తెలిపారు.

అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను పరిష్కరించాలి

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న అగ్రిగోల్డ్ అసోషియేషన్ నాయకులు

కదిరి, జులై 6 ప్రభాతవార్త

అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను పరిష్కరించాలని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌కు శనివారం అసోషియేషన్ నాయకులు హాసీ అత్తర్ మహబూబ్ బాషా వినతిపత్రాన్ని అందజేశారు. అంతకంటే ముందు శాసనసభ్యులుగా ఎన్నికైన ఎమ్మెల్యే కందికుంటకు అగ్రిగోల్డ్ బాధితులు, అసోషియేషన్ నాయకుల ఆధ్వర్యంలో దుశ్శాలువాతో పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం నాయకులు మహబూబ్ బాషా మాట్లాడుతూ.. అగ్రిగోల్డ్ బాధితులు 14 సంవత్సరాల నుంచి సతమతవుతున్నా వారి సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలంటూ ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమస్యలను అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఉత్తన్న, మహ్మద్ రఫి, ఆనంద్‌బాబు, ఇదాయత్, సత్యనారాయణ, ముతాహిర్, వెంకటేష్, హరి ప్రసాద్, శ్రీరాములు, ఫకృద్దీన్, నౌషద్, లక్ష్మిలు పాల్గొన్నారు.

ఆసుపత్రి నిర్మాణం వేగవంతంగా పూర్తి చేయాలి

- ట్విట్టర్‌లో ఆరోగ్యశాఖ మంత్రిని కోరిన శరత్‌కుమార్‌రెడ్డి

కదిరి, జులై 6 ప్రభాతవార్త

నిర్మాణాలను పరిశీలిస్తున్న శరత్‌కుమార్‌రెడ్డి

కదిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నిర్మాణం పనులను వేగవంతం జరిగేలా చర్యలు తీసుకోవా లంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య విద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు బిజెపి కిసాన్‌మోర్చ, ఆర్గానిక్ సెల్ కన్వీనర్ చింతా శరత్‌కుమార్‌రెడ్డి ట్విట్టర్ ద్వారా శనివారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శరత్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. సత్యసాయి జిల్లా కదిరి పట్టణంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం పనులు నిర్లక్ష్యంగా జరుగుతున్నాయని, కదిరి చుట్టుపక్కల వివిధ ప్రాంతాల నుంచి ప్రతిరోజు వందలాదిమంది పేద ప్రజలు వివిధ అనారోగ్య కారణాలతో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి ఇబ్బంది పడుతున్నారన్నారు. సుమారు 4 సంవత్సరాల నుంచి జరుగుతున్న నిర్మాణం పనులు ఇంకా పూర్తి కాలేదని, ఏరియా ఆసుపత్రిలో 22 మంది రెగ్యులర్ వైద్యులు, 30 మంది స్టాఫ్ నర్సులు, సుమారు 100 మంది ఇతర సిబ్బంది అన్ని రకాల స్పెషలిస్టులు కలిగిన వైద్యులు ఉన్నారన్నారు. వైద్యులు ఆసుపత్రిలో కూర్చోవడానికి కూడా సరైన సదుపాయాలు లేక, ఓపికి వచ్చే పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికైనా వైద్య శాఖ మంత్రి స్పందించి ఆసుపత్రి నిర్మాణం పనులను వేగవంతంగా పూర్తి చేసేలా కాంట్రాక్టర్లను ఆదేశించాలని ఆయన కోరారు.

ఇసుక తరలిస్తున్న వాహనాలు పట్టివేత

వాహనాలను అదుపులోకి తీసుకున్న దృశ్యం

యాడికి, జూలై 6 ప్రభాతవార్త

మండలంలోని చందన గ్రామం వద్ద అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు వాహనాలను శనివారం అదుపులోకి తీసుకున్నట్లు సిఐ నాగార్జునరెడ్డి తెలిపారు. పెద్దఎక్కలూరు సమీపంలోని పెన్నానది నుండి అక్రమంగా ఇసుకను కర్నూల్ జిల్లాకు తరలిస్తున్న ఒక టిప్పర్, ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరిచినట్లు సిఐ తెలిపారు.

మౌళిక వసతులు ఏర్పాటు చేయండి

వినతిపత్రం అందచేస్తున్న జగనన్న కాలనీవాసులు

యాడికి, జూలై 6 ప్రభాతవార్త

మండల కేంద్రం పిన్నే పల్లి జగనన్న కాలనీలో మౌళిక వసతులు ఏర్పా టు చేయాలని కోరుతూ శనివారం కాలనీవాసులు ఎంపిడిఓ సావిత్రికి వినతి పత్రాన్ని అందచేశారు. మౌళిక వసతులైన తాగునీరు. కొళాయిల ఏర్పాటు, వీధిలైట్లు, సిసి రోడ్లు, తదితర వాటిని ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరారు. వినతిపత్రం అందచేసిన వారిలో శ్రీనివాసులు, రవికుమార్, శేఖర్, నరసింహులు, వెంకటసుబ్బయ్య, తదితరులు వున్నారు.

శ్రీరంగనాథునికి ప్రత్యేక పూజలు

తాడిపత్రిరూరల్, జూలై 6 ప్రభాతవార్త

మండలంలోని ఆలూరుకోనలో వెలసిన శ్రీరంగనాథస్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి అర్చకులు అభిషేకాలు, అర్చనలు, ఆకుపూజలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామిని వివిధ రకాల పుష్పాలు, తులసి దళాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా కోనలో వెలసిన శ్రీఆంజనేయస్వామి, శ్రీషిరిడిసాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. పెద్దఎత్తున భక్తులు కోనకు తరలివచ్చి శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీరంగనాథస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు భక్తులు జలపాతాల్లో స్నానాలు చేసి స్వామివారిని భక్తిశ్రద్ధలతో పూజించారు. అనంతరం హాజరైన భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార్ యక్రమంలో ఆలయ సిబ్బంది కాశీం పాల్గొన్నారు.

ఏడిసిసిలో ఘనంగా అంతర్జాతీయ సహకార దినోత్సవ వేడుకలు

సహకార దినోత్సవ వేడకల్లో పాల్గొన్న బ్యాంకు సిఇఒ, సిబ్బంది

అనంతపురం ఓల్డ్‌టౌన్, జూలై 6 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఆవరణంలో అంతర్జాతీయ సహకార దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. అంతర్జాతీయ సహకార దినోత్సవం వేడుకలను బ్యాంకు సిఇఒ సురేఖరాణి, జిల్లా సహకార అధికారి అరుణ్‌కుమార్ ముఖ్యఅతిథులుగా హాజరై సహకార పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ సహకార బ్యాంకు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడుతుందన్నారు. చిన్న సన్నకారు రైతులకు సకాలంలో రుణాలు అందుతున్నాయని, దీనివల్ల వారి ఆర్థిక పరిస్థితులు మెరుడుపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు డిఆర్/ఒఎస్‌డి ఎస్.సూర్యనారాయణ మాట్లాడుతూ సహకార రంగం అన్ని రంగాల్లోను విజయాలు సాధిస్తూ తన వంతు కృషిగా సభ్యులకే కాక సమాజానికి అవసరమైన సేవలు అందించినప్పుడే సహకార వ్యవస్థకు గుర్తింపు వుంటుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో విద్యాధికారి ఎంబి మురళీమోహన్ పాల్గొని సహకార గీతాన్ని ఆలపించి ఉద్యోగుల చేత సహకార ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, ఇతర సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమ సహకార శిక్షణ కేంద్రంలో 102వ అంతర్జాతీయ సహకార దినోత్సవ వేడుకలు :

అంతర్జాతీయ సహకార సమితి నిర్ణయించిన మేరకు రాయలసీమ సహకార శిక్షణా కేంద్రం అనంతపురంలో 102వ అంతర్జాతీయ సహకార దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు శిక్షణా కేంద్రం ప్రిన్సిపాల్ బి.శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. అనంతపురం జిల్లా సహకార అధికారి ఈ.అరుణకుమారి ముఖ్యఅతిథిగా విచ్చేసి సహకార పతాకాన్ని ఆవిష్కరించి అనంతరం జరిగిన వేడుకల గురించి ఆమె మాట్లాడుతూ సహకార సంఘాలు అందరికి మంచి భవిష్యత్తును అందిస్తాయనే నినాదంతో జరుపుకుంటున్నామని పేర్కొంటూ 2030 నాటికి సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా పనిచేయడానికి తమ ప్రయత్నాలను వేగవంతం చేయడం ముఖ్యమైన ఆవశ్యకతగా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన అనంతపురం జిల్లా డివిజనల్ సహకార అధికారి ఎం.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ సహకార విలువలైన స్వయం సహాయం, స్వయంబాధ్యత, ప్రజాస్వామ్యం, సమానత్వం అనేక సహకార విలువలతో సహకార సంస్థలు పనిచేసినప్పుడే మనుగడసాధిస్తాయని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కేంద్రం డిప్యూటి రిజిస్ట్రార్ ఎల్.రాజారెడ్డి మాట్లాడుతూ సహకార సంస్థలు సహకార చట్టానికి లోబడి పనిచేసినప్పుడే తమ సభ్యులకు సేవలందించి లాభాలబాటలో పయనిస్తాయని అందుకు సహకార శాఖ అధికారులు బ్యాంకు సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఇన్‌స్పెక్టర్ అనంతపురం జిల్లా ఎంబి మురళీమోహన్ మాట్లాడుతూ అంతర్జాతీయ సహకార దినోత్సవం ప్రతి ఏడాది జూలై మొదటి శనివారం జరుపుకోవడం ఆనవాయితీ అని ఈ సందర్భంగా తమ సంస్థల అభివృద్ధికి పాటుపడిన సహకార వేత్తలకు తగు సన్మానాలు సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయుటకు ఇలాంటి వేడుకలు వేదిక కావాలని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార బ్యాంకు సిఇఒ, శిక్షణ కేంద్రం సిబ్బంది, సహకార శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆయా పదోన్నతిపై ప్రజాభిప్రాయ సేకరణ

గ్రామస్థులను, లబ్ధిదారులను విచారిస్తున్న ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు

యాడికి(తాడిపత్రి), జులై 6, ప్రభాతవార్త

యాడికి మండలం కేశరాయునిపేట అంగన్‌వాడీ కేంద్రంలో ఆయాకు పదోన్నతిని కల్పించడానికి ఐసీడీఎస్ అధికారులు శనివారం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు.ఈ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న కార్యకర్త విజయలక్ష్మి ఇటీవల మృతి చెందడంతో ఏర్పడిన ఖాలీని అక్కడే ఆయాగా పనిచేస్తున్న రుక్మిణితో భర్తీ చేయడానికి అభ్యంతరాలేమైనా ఉన్నాయా అని గ్రామస్థులను, లబ్ధిదారులను పర్యవేక్షకురాలు షంషాద్ బేగం విచారించారు. ఆయాగా విధులు నిర్వహిస్తున్న రుక్మిణిని కార్యకర్తగా నియమించడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, పర్యవేక్షకురాలు సమక్షంలో అంగీకరిస్తూ సంతకాలు కూడా చేయడం విశేషం. దాదాపు 70 మంది వరకు సంతకాలు చేయడంతో పాటు, పంచాయతీ తీర్మానం, ప్రత్యేక జీవో కూడా ఉండటంతో ఆయాకే కార్యకర్తగా పదోన్నతి దక్కే అవకాశం ఉందని స్థానికులు చర్చించుకోవడం కనిపించ

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

- ముఖ్య అతిథిగా పాల్గొన్న మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

- మరణించిన మిత్రుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

10వ తరగతి మిత్రులు, గురువులతో మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు , తన పూర్వపు గురువులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

శింగనమల, జూలై 6 ప్రభాతవార్త

మండల పరిధిలోని సలకం చెరువు గ్రామంలో శనివారం జిల్లాపరిషత్ హై స్కూల్‌లో 1996-97 సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు పూర్వపు విద్యార్థుల కలయిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంఎస్.రాజు తనతోపాటు చదువుకున్న విద్యార్థులను చూసి వారి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు ఒకరినొకరు కలుసుకుని వారివారి కుటుంబ పరిస్థితులను, యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. గత స్మృతులను నెమరువేసుకుని అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో వారు మాట్లాడుతూ.. పాఠశాల స్థాయి విద్యను అభ్యసించిన రోజులు ఎంతో అపురూపమైనవని ఈ సందర్భంగా విద్యార్థులు తమ మనోభావాలను వ్యక్త పరిచారు. ఈ సందర్భంగా తనతోపాటు 10వ తరగతి చదివి మరణించిన తన 10వ తరగతి మిత్రుల కుటుంబాల సభ్యులకు ముగ్గురికి లక్ష చొప్పున అందజేసి, బడి రుణాన్ని తీర్చుకున్నారు. అంతేకాకుండా తన సహ విద్యార్థులు అనారోగ్యంతో, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుంటే వారికి ఆర్థిక సాయం అందించారు. అలాగే పాఠశాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను చదివిని పాఠశాలకు అన్ని రకాలుగా అండగా ఉంటానని, తన తోటి విద్యార్థులను తనకు పాటాలు చెప్పిన ఉపాధ్యాయులను కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా పూర్వపు ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సత్కరించారు. సన్మానం అనంతరం ఎమ్మెల్యే ఎంఎస్.రాజు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం తమకు తోచిన విధంగా పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కానున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో చదువుకున్న పూర్వపు విద్యార్థులు చేయిచేయి కలిపితే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయని తెలిపారు. ఏది ఏమైనా పూర్వపు విద్యార్థులు తీసుకున్న నిర్ణయం పట్ల సలకం చెరువు గ్రామానికి చెందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, మేధావులు వివిధ రాజకీయ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పని చేసే ప్రదేశంలో మహిళలపై లైంగిక వేదింపులు నిరోధానికి ప్రతీ ప్రభుత్వ కార్యాలయంలోనూ కమిటీలు ఏర్పాటు చేయాలి

మహిళా శిశు సంక్షేమశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ బిఎన్.శ్రీదేవి

మాట్లాడుతున్న పిడి.శ్రీదేవి

అనంతపురం న్యూటౌన్, జులై 6 ప్రభాతవార్త

స్థానిక కలెక్టరేట్‌లోని రెవెన్యూ సమావేశపు హాలులో శనివారం మహిళలపై లైంగిక వేదింపులు నిరోధానికి తీసుకోవాల్సిన చర్యలపై మహిళా శిశు సంక్షేమశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ బిఎన్.శ్రీదేవి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రమంలో డాక్టర్ బి.ఎన్.శ్రీదేవి మాట్లాడుతూ.. కార్యాలయాలలో పనిచేసే మహిళలకు ఇంటి వద్ద బయల్దేరిన దగ్గర నుంచి కార్యాలయం చేరుకొని, విధులు నిర్వర్తించి, అనంతరం ఇంటికి వెళ్లే వరకు ఎన్నో విధ్ధాలుగా వేధింపులకు గురవుతున్నారన్నారు. మహిళల హక్కుల పరిరక్షణలో భాగంగా పని చేసే ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపులను నిరోధించడానికి 2013వ సంవత్సరంలో ప్రభుత్వం చట్టం చేసిందన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ ఆ దేశాల మేరకు, చట్టం అమలులో భాగంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలోనూ మహిళలపై లైంగిక వేదింపులు నిరోధక కమిటీలు నలుగురు సభ్యులతో ఏర్పాటు చేయాలని, వారిలో కనీసం ఇద్దరు మహిళలను కూడా సభ్యులుగా నియమించాలని తెలిపారు. కార్యాలయాలలో మహిళలపై లైంగిక వేదింపులు జరిపే వారిపై తీవ్రమైన చర్యలుంటాయన్నారు. సిడిఎస్, సిడిపిఓ వనజ అక్కమ్మ మాట్లాడుతూ.. పని చేసే ప్రదేశంలో మహిళలపై లైంగిక వేదింపులు జరిపే వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. ప్రాజెక్టు డైరెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ వారి ఆదేశాలు ప్రకారం ఈ అంశంపై బుక్లెట్లు, వాల్ పోస్టర్లు తయారు చేయించామని అవి సోమవారం నాడు క లెక్టర్ చేతులు మీదుగా ఆవిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు, గుత్తి మున్సిపల్ కమిషనర్, సీనియర్ సిడిపిఓ వనజ అక్కమ్మ, ఐసిడిఎస్ నోడల్ ఆఫీసర్ వనజాక్షి, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ మంజునాథ, చైల్డ్‌హెల్ప్ లైన్ 1098 డిస్ట్రిక్ట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ కృష్ణమాచారి, ప్రొటెక్షన్ ఆఫీసర్ జి.చంద్రకళ, డొమెస్టిక్ వయోలెన్స్ సోషల్ కౌన్సిలర్ ఉమాదేవి, 31 మండలాల నుంచి వచ్చిన తహశీల్దార్లు 11 మంది సిడిపిఓలు, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

మురికి కాలువను తలపిస్తున్న గురుకుల పాఠశాల

- పాటశాల ఆవరణంలో నిలిచిపోయిన మురికినీరు - దుర్వాసన మధ్యలో భోజనాలు చేస్తున్న విద్యార్థులు

- పాఠశాలలను పరిశీలించిన ఎస్సీ, ఎస్టీ జేఏసి మండల అధ్యక్షుడు డాబా రమేష్ - పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న అధికారులు

గురుకుల పాఠశాల, మురికి కాలువను పరిశీలిస్తున్న దృశ్యాలు

కంబదూరు, జులై 6 ప్రభాతవార్త

ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువుకోవాల్సిన ఆ విద్యార్థినిలు దుర్వాసన మధ్యలో పాఠాలు నేర్చుకోవాల్సి వస్తోంది. కంబదూరు మండల పరిధిలోని తిమ్మాపురం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో హాస్టల్ నుంచి వెలువడే వ్యర్థపునీరు బయటకు వెళ్లకుండా అదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి పలు కారణాలతో నీరు బయటకు వెళ్లకుండా అడ్డుకట్ట వేయడంతో ప్రస్తుతం ఆ గురుకుల పాఠశాల మురికి కాలువను తలపిస్తోంది. పాఠశాలలో చదువుకుంటున్న పిల్లలు వారిని చూడటానికి వచ్చే తల్లిదండ్రులకు ఈ సమస్యను చెప్పడంతో వారు ఎస్సీ, ఎస్టీ జేఏసి దళిత గిరిజన సంఘాల దృష్టికి తీసుకొచ్చారు. దీంతో శనివారం జేఏసి కంబదూరు మండల అధ్యక్షులు డాబా రమేష్, ఉపాధ్యక్షులు గోపాల్ ఆధ్వర్యంలో తిమ్మాపురం లోని బాలికల గురుకుల పా ఠశాల ఆవరణంలో నిలిచిన మురికి నీటి ప్రాంతాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినీలు మురికి నీటి దుర్వాసనతో తీవ్ర అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నామని చెప్పకనే చెబుతున్నారు. ఒక్కొసారి జ్వరం, వాంతులు, ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా తమ బాధను ఎవరికీ చెప్పుకోవాలో అర్థం కావడం లేదని ప్రజా సంఘాల ఎదుట ఆవేదన వ్యక్తంచేశారు. అనంతరం జేఏసి నాయకులు మాట్లాడుతూ.. గత కొద్ది నెలల క్రితమే ఈ సమస్యను జిల్లా డిసిఓ, పాఠశాల ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఈ డ్రైనేజీ సమస్యను పట్టించుకునే నాథుడే కరువయ్యారని మండి పడ్డారు. సమస్యను పరిష్కరించాలని తెలిపినప్పటికీ పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడటం సరైన పద్ధతి కాదన్నారు. డ్రైనేజీ విషయంలో పలుమార్లు విద్యార్థినీల తల్లిదండ్రులు తమ వద్ద ఆగ్రహం వ్యక్తం చేశారన్నారు. పాఠశాల ప్రారంభించిన దాదాపు 20 రోజులు గడుస్తూ వస్తున్నా తిమ్మాపురంలోని గురుకుల పాఠశాల మౌలిక సదుపాయాల స్థితిగతుల గూర్చి డిసిఓ పరిశీలించకపోవడం అతని నిర్లక్ష్య ధోరణి బయటపడుతోందన్నారు. ఒక అధికారి, లేదా రాజకీయ నాయకుడు కార్యాలయం చుట్ట పరిస్థితి ఇలాగే ఉంటే చూస్తూ ఊరుకుంటారా అని మండి పడ్డారు. ఇప్పటికైనా డిసిఓ ఇతర జిల్లా అధికారులు తిమ్మాపురంలోని బాలికల గురుకుల పాఠశాలను పరిశీలించి డ్రైనేజీ సమస్యతోపాటు ఇతర మౌలిక వసతులు సమస్యలను పరిష్కరించే దిశగా పని చేయాలని వారు కోరారు. డ్రైనేజీ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ, జేఏసీ దళిత గిరిజన సంఘాలు డిమాండ్ చేశాయి.

మా సమస్యలు పరిష్కరించండి

- ఎమ్మెల్యే పరిటాల సునీతకు అంగన్వాడీల విజ్ఞప్తి

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం, జులై 6 ప్రభాతవార్త బ్యూరో

వేతనాల పెంపు అంగన్‌వాడీల బలోపేతంతోపాటు పలు డిమాండ్లను ఆంధ్రప్రదేశ్ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు ఎమ్మెల్యే పరిటాల సునీతకు విజ్ఞప్తి చేశారు. అనంతపురం క్యాంపు కార్యాలయంలో ఆమెను కలిసి తమ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో బిజెపి ప్రభుత్వం అంగన్‌వాడీలకు వేతనాలు పెంచుతాము, ఐసిడిఎస్‌ను బలోపేతం చేస్తామన్న హామీలు నేటికీ నెరవేరలేదన్నారు. జులై 10 అంగన్‌వాడీల కోర్కెల దినం పాటించాలని నిర్ణయించినట్లు చెప్పారు. తమ న్యాయమైన కోరికలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని పరిటాల సునీతకు వారు విజ్ఞప్తి చేశారు. దీనిపై ఎమ్మెల్యే పరిటాల సునీతకూడా సానుకూలంగా స్పందించారు. గతంలో తమ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా అడుగులు వేస్తామన్నారు. మీ సమస్యలను తప్పకుండా ఆమె హామీ ఇచ్చారు.

ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి

చిలమత్తూరు, జూలై 6 ప్రభాతవార్త

డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని గ్రంథాలయంలో శనివారం స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ ఉపప్రధాని, సమాజంలో అణగారిన వర్గాల అభివృద్ధి కొరకు అలుపెరుగని గొప్ప సంఘ సంస్కర్త, సమతావాది, దళిత ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతిని గ్రంథాలయ అధికారి మల్లికార్జున ఆధ్వర్యంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబు జగజ్జీవన్‌రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి జెఇ శ్రీనిసాస్, మాజీ ఎంపిటిసి శివప్ప, టెక్నికల్ అసిస్టెంట్ ముత్యాలన్న, గ్రంథాలయ పాఠకులు, తదితరులు పాల్గొన్నారు.

పైపులైన్ లీకేజీని పరిశీలించిన ఆర్‌డబ్ల్యుఎస్ డిఇ

లేపాక్షి, జూలై 6 ప్రభాతవార్త

పైపులైన్ లీకేజిని పరిశీలిస్తున్న అధికారులు

మండలంలోని గొంగటిపల్లి గ్రామంలో మంచినీటి సరఫరా పైపులైన్ లీకేజీని శనివారం ఆర్‌డబ్ల్యుఎస్ డిఇ మోనోనాయక్ పరిశీలించారు. గ్రామంలో గత కొంతకాలంగా పైపులైన్ లీకేజీతో నీటి సరఫరాకు అంతరాయం కలుగుతోంది. ఈ విషయాన్ని ఆర్‌డబ్ల్యులెస్ డిఇ దృష్టికి తీసుకెళ్లగా ఆయన శనివారం ఆకస్మికంగా గొంగటిపల్లి గ్రామాన్ని సందర్శించి పైపులైన్ లీకేజిని పరిశీలించారు. త్వరలోనే పైపులైన్ లీకేజీని అరికడతామని ఆయన ప్రజలకు తెలియచేశారు. ఆయన వెంట సర్పంచు ఆదినారాయణ, కార్యదర్శి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

రేబిస్ వ్యాధి నివారణ టీకాలు

బెలుగుప్ప, జులై 6 ప్రభాతవార్త

టీకాలు వేస్తున్న పశువైద్యాధికారి

మండల పరిధిలో గంగవరం, సీర్పి కొట్టాల, బెలుగుప్ప గ్రామాల్లో పెంపుడు కుక్కలకు రెబిస్ వ్యాధి నివారణ టీకాలను పశువైద్యాధికారి రమేష్ వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ మాట్లాడుతూ.. పెంపుడు కుక్కలకు ప్రతి సంవత్సరం రెబిస్ వ్యాధి సోకుతుందని, క్రమం తప్పకుండా టీకాలు వేయించుకోవాలని పెంపుడు కుక్కల యజమానులకు తెలియజేశారు. 66 పెంపుడు కుక్కలకు టీకాలు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి బృందం తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో మృతి చెందిన రైతన్న

బెలుగుప్ప, జులై 6 ప్రభాతవార్త

మృతి చెందిన రైతు డి.తిప్పేస్వామి (ఫైల్‌ఫోటో)

మండల పరిధిలో నక్కలపల్లి గ్రామానికి చెందిన డి.తిప్పేస్వామి(43) అనారోగ్యంతో మృతి చెందారు. వివరాల మేరకు రెండు ఎకరాలలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తూ, ఆరెండు ఎకరాలలో 10 బోర్లు వేసి నీళ్లులేక ఇబ్బందులు పడుతూ చేసిన అప్పులు తీర్చ లేక బాధపడుతూ అప్పు 8 లక్షలు ఉందని, ఆ బాధ పడుతూ తోటలోని పంటలు సైతం సరిగా పండక చింతిస్తూ అనారోగ్యానికి గురై మృతి చెందినట్లు ఆయన భార్య నాగలక్ష్మి, కుటుంబ సభ్యులు తెలిపారు. అతనికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. వారికి ప్రభుత్వం ఆర్థిక సాయం చేయాలని గ్రామస్తులు సచివాలయంలో పని చేసే అధికారులకు విన్నవించుకున్నారు. ఆ గ్రామంలో ముత్యాలురెడ్డి, శ్రీనివాస్‌రెడ్డిలు కలిసి 20వేలు దహన సంస్కారాలకు అందించారు. అనంతరం ఆ గ్రామంలో వడ్డే వారు, రైతులు కూడా శోక సంద్రంలో మునిగారు.

జీవో నెం 117 రద్దుచేసి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు జీవం పోయండి



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్టియూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొనంకి చంద్రశేఖర్

కొత్తచెరువు జులై 06 ప్రభాతవార్త

కొత్తచెరువు మండంలోని పలు ఉన్నత ప్రాథమిక పాఠశాలలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్టీయూ సంఘం సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి కోనంకి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పలు పాఠశాలలో ఉన్న సమస్యలను సంఘం దృష్టికి పలువురు ఉపాధ్యాయులు తీసుకొని రావడం జరిగింది, అదేవిధంగా జివో నెంబర్ 117 ను రద్దు చేసి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను బతికించాలని సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి డిఎస్సి ద్వారా నియమితులైన 2003 ఉపాధ్యాయులను నియమించాలని మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలలి ఇటీవల పదవి విరమణ పొందడం వల్ల ప్రమోషన్‌ల వల్ల ఉన్నత పాఠశాలలో పలు స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఖాలీగా ఉన్నాయని వాటిని తాత్కలిక ప్రాతిపదికన వర్క్ అడ్జస్ట్మెంట్ చేసే విధంగా ఈ సమస్యలను డిఈఓ దృష్టికొ తీసుకువెళ్లి తమ వంతు కృషి చేస్తుందని ఎస్టీయు సంఘం కూడా తోడ్పడుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రవిచంద్ర, వెంగమ నాయుడు, కిష్టప్ప, తదితరులు పాల్గొన్నారు.

ఫించన్ సొమ్ము చెల్లించని సచివాలయ ఉద్యోగి...

డి.హీరేహాళ్, జూలై 06 ప్రభాతవార్త:

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా ఫించన్ సొమ్మును తిరిగి చెల్లించాల్సిన సచివాలయ ఉద్యోగి నేటికి చెల్లించలేదు. ఈ సంఘటన డి.హీరేహాళ్ మండలంలోని మదేనహాళ్లి సచివాలయం పరిధిలోని లింగమనహాళ్లి గ్రామంలో చోటు చేసుకుంది. ఆ గ్రామానికి ప్రభుత్వం ఎన్టీఆర్ రైతు భరోసా ఫించన్ రూ.3,87,000లు మంజూరు చేయడం జరిగింది. ఈ సొమ్మును మదేనహాళ్లి గ్రామ సచివాలయ కార్యదర్శి నాగరాజు సచివాలయంలో ఇంధన ఉద్యోగిగా పనిచేస్తున్న కే.దయానందకు ఈ ఫించన్ సొమ్ము అందజేసి అందుకు సంబంధించిన రసీదును పొందాడు. ఫించన్ సొమ్ము పంపిణీ అనంతరం రూ.7వేలు మిగిలింది. ఆ గ్రామానికి చెందిన ఫించన్ లబ్దిదారుడు మరణించడంతో ఈ ఫించన్ సొమ్ము మిగిలింది. ఈ సొమ్మును తిరిగి ప్రభుత్వ జానాకు జమ చేయాల్సి ఉండగా 6వ తారీకు దాటుతున్న నేటికి జమ చేయలేదు. ఈ విషయమై ఎంపిడిఓ రఘునాథ్ ఆ ఉద్యోగిని హెచ్చరించి సొమ్ము చెల్లించాలని సూచించినట్లు తెలిపారు. అయినప్పటికి ఆ ఉద్యోగి స్పందించకపోవడంతో చట్టపరమైన చర్యలు తీసుకోక తప్పదని ఎంపిడిఓ హెచ్చరించారు.

నరసింహస్వామికి ప్రత్యేక పూజలు..

రాయదుర్గం రూరల్, జూలై 06 ప్రభాతవార్త:

మండల పరిధిలో మల్లాపురం గ్రామ సమీపంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామికి శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి గంగాబిషేకం, తైలాబిషేకం, పుష్పాబిషేకం, పంచామృతాబిషేకం, మహామంగళ హారుతులు గౌరవాధ్యక్షులు రామ్మూర్తిస్వామిజీ ఆధ్వర్యంలో అర్చకులు సుబ్రమణ్యం స్వామి చేతుల మీదుగా నిర్వహించారు. అనంతరం భక్తాదులకు తీర్థ ప్రసాదం వినియోగించారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకునేందుకు రాయదుర్గం పట్టణం నుండి మరియు చుట్టు ప్రక్కల గ్రామాలు, కర్ణాటక ప్రాంతాల నుండి భక్తాదులు తరలివచ్చారు.

ఫర్టిలైజర్ షాపుపై విజిలెన్స్ ధాడులు...

- రైతులను మోసం చేస్తే చర్యలు తప్పవు...

విజిలెన్స్ అధికారి విజయ్....

కణేకల్లు, జూలై 06 ప్రభాతవార్త:

ఫర్టిలైజర్ ఫాపుల వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న విజిలెన్స్ అధికారులు

రైతులను మోసం చేస్తే చర్యలు తప్పవని ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగిన మందులనే అమ్మకాలు జరపాలని, ఎంఆర్‌పి ధరలకే అమ్మాలని అలా చేయని యడల చర్యలు తప్పవని విజిలెన్స్ అధికారి విజయ్ హెచ్చరించారు. కణేకల్లు క్రాసింగ్ నందు గల శివగంగ ఫర్టిలైజర్ షాపును శనివారం అధికారులు తనిఖీ చేశారు. ప్రభుత్వ వ్యవసాయ అనుగుణంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు రాష్ట్రస్థాయి తనిఖీ బృందాలు ఏర్పాటు చేసి ఖరీఫ్ సీజన్ నందు రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగుల మందులు మరియు విత్తనాలు, అందించడం కోసం అన్ని దుకాణాల యందు తనిఖీ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ బృందంలో భాగంగా ఏడిఏ స్థాయి అధికారి బాస్కరయ్య అలాగే విజిలెన్స్ శాఖ నుండి అధికారి విజయ్ కణేకల్లు మండలం కణేకల్లు క్రాస్ నందు శివగంగా ట్రేడర్స్ దుకాణాన్ని శనివారం తనిఖీ చేశారు. ఈ తనిఖీలు భాగంగా అనుమానాస్పద మందులను శాంపిల్స్ సేకరించి సెంట్రల్ ల్యాబ్‌కు పంపించడం జరుగుతుందన్నారు. అలాగే అనుమతి పత్రాలు లేని రెండు కంపెనీలకు చెందిన 16900రూపాయల మందులను అమ్మకాలు నిలిపివేశామన్నారు రైతులకు విత్తన ఎరువులు మరియు పురుగుల మందులను ఎంఆర్‌పి ధరలకు మాత్రమే విక్రయించాలని, అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు. అన్ని షాపులు ముందు ఎంఆర్‌పి ధరలు సూచించే పట్టికను తగిలించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిఎ కార్యాలయం నుండి వచ్చిన అధికారి రాజేష్‌నాయక్, బాలునాయక్, మండల వ్యవసాయ అధికారి శ్రావణ్‌కుమార్, ఎంపిఈఓలు తదితరులు పాల్గొన్నారు.

వరుస దొంగతనాలతో హడలెత్తుతున్న రాయదుర్గం...

ఇంట్లో బీరువాను పగులగొట్టిన దుండగులు...

రాయదుర్గం, జూలై 06 ప్రభాతవార్త:

పట్టణంలో గత వారం రోజులుగా రెండు ఇళ్లల్లో వరుస దొంగనాలతో రాయదుర్గం ప్రజలు హడలెత్తుతున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం రాత్రి మల్లాపురం లేఅవుట్ గజలక్ష్మి ఆలయం సమీపాన నాగభూషణం అనే ఇంటిలోచొరబడి 77వేలనగదు బంగారుఆభరణాలు, ఎత్తుకెళ్లినట్లు బాధితుడు వాపోయాడు. శుక్రవారం రాత్రి ఇంటికి తాళంవేసి పక్కింటిలో పడుకున్నారు. దీంతో దుండగులు గమనించి తాళం చెవి పగలకొట్టి దొంగనానికి పాల్పడ్డారు. బాధితుడు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేసుకున్నారు.

అలరించిన సంగారెడ్డి భక్తుల నృత్యరూపకం

నృత్యరూపకం ప్రదర్శిస్తున్న బాలవికాస్ విద్యార్థులు,

పుట్టపర్తి రూరల్ జులై 06 ప్రభాతవార్త

పుట్టపర్తి ప్రశాంతి నిలయంలోని సాయికుల్వంత్ సభామండపంలో సంగారెడ్డి జిల్లాకు చెందిన సత్యసాయి భక్తులు, యువకులు, బాలవికాస్ చిన్నారులు అద్భుతమైన నృత్యరూపకం ప్రదర్శించారు. మైనస్ 4 ప్లస్ 2 అను పేరుతో సాగిన ఈ నాటిక నృత్యరూపకం ద్వారా స్వామివారి భోధనలను ఆధ్యాత్మిక వ్యక్తికరణ నాలుగు ప్రతికూల లక్షణాలను విస్మరించడం వాటి ప్రాముఖ్యతను తెలిపే విధంగా ప్రదర్శించారు. ఈ కళాత్మక ప్రయత్నం చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. అనంతరం విద్యార్థుల భక్తిగీతాలాపన మధ్య ట్రస్ట్ వర్గాలు విద్యార్థులకు నూతన వస్త్రాలను బహుకరించారు. అనంతరం మంగళహారతితో సంగారెడ్డి జిల్లా వాసుల పవిత్రపర్తి యాత్ర కార్యక్రమం ముగిసింది, ఈ కార్యక్రమంలో 1500 మందికి పైగా భక్తులు, బాలవికాస్ విద్యార్థులు పాల్గొన్నారు.